# వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
కడప ఆదివారం 3 డిసెంబర్ 2023


### క్రికెట్ స్టేడియం పనులు పరిశీలించిన
# ఎంపీ, కలెక్టర్, ఎమ్మెల్యే



రాయచోటి రూరల్, డిసెంబరు 2, ప్రభాతవార్త: అన్నమయ్య జిల్లాలో శరవేగంగా రూపుదిద్దుకుంటున్న క్రికెట్ స్టేడియం నిర్మాణ పనులను శనివారం ఎంపీ మిథున్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయచోటి మండలం దిగువ అబ్బవరం గ్రామ పంచాయతీ నక్కలవాండ్లపల్లె వద్ద నిర్మిస్తున్న క్రికెట్ స్టేడియం అభివృద్ధి పనులను అధికారులందరూ సమన్వయంతో పని చేసి క్రికెట్ స్టేడియాన్ని వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల పురోగతిపై రెవెన్యూ, ఆర్అండ్‌బీ, మున్సిపల్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్యాలరీ ఏర్పాటుపై చర్చించి వాకింగ్ ట్రాక్, పిచ్ నిర్మాణంపై తగు సూచనలు చేశారు. మైదానం మొత్తం పచ్చదనంతో నింపాలన్నారు. ఈ సందర్భంగా క్రికెట్ స్టేడియం మొత్తం కలిగి తిరిగి పరిశీలించారు.

# మిచౌంగ్ తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండండి

### కడప, అన్నమయ్య జిల్లాల కలెక్టర్‌లు ఆదేశాలు



రాజంపేట అర్బన్, డిసెంబరు 2 ప్రభాతవార్త మచిలీపట్నం – నెల్లూరు మధ్య 'మిచౌంగ్' తుఫాను తీరం దాటే అవకాశం ఉన్న నేపథ్యంలో ఉమ్మడి కడపజిల్లాలో ఒక మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని కలెక్టర్‌లు విజయరామరాజు, గిరీషాలు హెచ్చరించారు. రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఆర్‌డిఒ కార్యాలయాలతో పాటు కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మండలాల్లో తహశిల్దారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. వర్షపాతం పరిశీలిస్తూ జాగ్రత్తగా ఉండాలని తహశిల్దారులు కూడా క్షేత్రస్థాయిలో విఆర్‌ఒలను ఆదేశించారు. రాజంపేట, బద్వేలు డివిజన్లకు తుఫాను ముప్పు పొంచి ఉంది. ఈనేపథ్యంలో అధికారులు ప్రజలను కూడా అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## మున్సిపాలిటిలో
# ఉద్యోగులు కొరత
## ఇబ్బందుల్లో పట్టణ ప్రజలు




మదనపల్లె, డిసెంబర్ 2 ప్రభాతవార్త : జిల్లాలోనే సెలక్షన్‌గ్రేడ్ మున్సి పాలిటిగా ఉన్న మదనపల్లె మున్సిపాలిటిలో ఉద్యోగుల కొరత తీవ్రంగా ఉంది. దీంతో పట్టణ ప్రజలు పలు ఇబ్బ ందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఇంజనీరింగ్ విబా గానికి సంబంధించి ఇద్దరు ఏఈలు దీర్ఘకాలిక సెలువులో వెళ్ళడంతో ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి పనులు చేసిన గుత్తేదారులు ఇబ్బందులు పడుతున్నారు. అదే విధంగా పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి టిపిఓ పోస్టు గత కొన్ని నెలలుగా ఖాళీగా ఉంది. ఇక్కడ టిపిఓగా ఉన్న జహీరాబేగం చిత్తూరు కార్పోరేషన్‌కు బదిలీ కావడంతో అప్పటి నుంచి ఇక్కడ ఈపోస్టు ఖాళీగా ఉంది. అదే విధంగా శానిటేషన్ విభాగానికి సంబంధించి సూపర్‌వైజర్ పోస్టు ఖాళీగా ఉంది. అకౌంట్ సెక్షన్‌కు సంబంధించి ఇక్కడ పనిచేస్తున్న అకౌటెంట్ శ్రీకళ బదిలీ కావడంతో అప్పటి నుంచి ఇక్కడ అకౌంటెంట్ పోస్టు ఖాళీగా ఉంది. మేనేజర్ ఫోస్టు కూడా గత కొన్నాళ్ళుగా ఖాళీగానే ఉంది. మున్సిపాలిటిలో కీలకమైన ఉద్యోగ పోస్టులు ఖాళీగా ఉండడంతో ఆ శాఖల్లో పనులు నిమిత్తం వచ్చే ప్రజలు సకాలంలో పనులు జరగక ఇబ్బందులు పడుతున్నారు.

### పవన్‌కళ్యాణ్ సమక్షంలో
# జనసేనలో చేరిన శ్రీనివాసరాజు

రాజంపేట అర్బన్, డిసెంబరు 2 ప్రభాతవార్త రాజంపేట నియోజకవర్గ్గంలో గత కొన్నినెలలుగా క్రీయాశీలక రాజకీయాల్లో ఉన్న



నందలూరు మండలానికి చెందిన యల్లటూరు శ్రీనివాసరాజు శనివారం జనసేనాని పవన్‌కళ్యాణ్ సమక్షంలో జనసే నపార్టీలో చేరారు. పవన్‌కళ్యాణ్ పార్టీ కండువాను శ్రీనివాసరాజుకు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ సిద్ధాంతాలను గౌరవిస్తూ పార్టీ కోసం అంకితభావంతో పనిచేయాలని జనసేనాని శ్రీనివాస్‌రాజుకు సూచించారు. ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం గా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ జనసేన పార్టీ నియోజకవర్గంలో పటిష్టమయ్యేందుకు కృషి చేయాలని సలహా ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీనివాసరాజు మాట్లాడుతూ జనసేన సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరినట్లు పేర్కొన్నారు. తమ కుటుంబం రాజకీయాలకు కొత్త కాదు అని, తన తండ్రి వెంకటరాజు సర్పంచ్‌గా, సోదరుడు శివరామరాజు మండల పరిషత్ ఉపాధ్యక్షునిగా, జడ్‌పిటిసిగా క్రీయాశీలక రాజకీయాల్లో ఉన్నారని వివరించారు. జనసేనాని స్ఫూర్తితో నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీ శ్రేణులతో కలిసి ఉమ్మడి కార్యచరణతో ప్రణాళిక సిద్ధం చేసుకుని పని చేస్తామని పేర్కొన్నారు.

# పార్టీలకు అతీతంగా అర్హులందరికి సంక్షేమ పథకాలు

### ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



కేవి.పల్లె, డిసెంబరు 2 ప్రభాతవార్తః రాష్ట్ర సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అర్హులైన వారందరిని అందిస్తున్నారని రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలు అన్నారు. శనివారం మండలంలోని మహల్‌రాజుపల్లె పంచాయతీలోని వివిధ గ్రామాలు పర్యటించి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు గురించి వివరించారు. ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వంద శాతం అమలు చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌ర్డికే దక్కిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వచ్చిన సమస్యలను వివిధ శాఖల అధికారులకు చెప్పి సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించారు. గత ప్రభుత్వానికి , ప్రస్తుత ప్రభుత్వానికి ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలని కోరారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచి నీలావతమ్మ, ఎంపీపీ ఈశ్వరమ్మ, జడ్పీటీసీ గజ్జల శ్రుతి శీనురెడ్డి, మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి, యువజన కన్వీనర్ గజ్జల శీనురెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ యల్లయ్య, ఎంపీడీఓ ఉపేంద్రరెడ్డి, తహశీల్దారు నరసింహులు, వివిధ శాఖల అధికారులు కన్వీనర్లు, గ్రామవలంటీర్లు,వైసీపీ నాయకులు, కార్యకర్తలు,



### మిచౌంగ్" తుఫాన్ ను ఎదుర్కొనేందుకు..
### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
### జిల్లా ప్రజలకు హెచ్చరికలు జారీ చేసిన జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు

కడప డిసెంబరు 2, ప్రభాతవార్త: బలమైన ఈదురు గాలులు, భారీ వర్షం కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ సూచనతుఫాను జిల్లాలోకి ప్రవేశించే అవకాశాలున్నందున అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలిజిల్లా కలెక్టరేట్ కార్యాలయంతో పాటు కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవో కార్యాలయాల్లో 24 గంటలు పని చేసేలా కంట్రోల్ రూమ్ లు ఏర్పాటులి?? జిల్లా కలెక్టరేట్ కార్యాలయం, కడప కంట్రోల్ రూమ్ : 08562 – 246344?? ఆర్డీవో కార్యాలయం, కడప : 08562 – 295990 ఆర్డీవో కార్యాలయం, జమ్మలమడుగు : 95028 36762?? ఆర్డీవో కార్యాలయం, బద్వేలు : 76708 82856?? ఆర్డీవో కార్యాలయం, పులివెందుల : 62810 04720 ?? నదులు, వంకలు పరివాహ ప్రాంతాలు, అన్ని లోతట్టు ప్రాంతాల్లో ని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

# పర్మినెంట్ లోక్ అదాలత్ తీర్పు. సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పుతో సమానం


### ఒక్క రూపాయి ఖర్చులేని సత్వర న్యాయ పరిష్కారం కోసం "పర్మనెంట్ లోక్ అదాలత్"
### పర్మనెంట్ లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్



కడప,డిసెంబర్,2 :ప్రతి ఒక్కరికి ప్రజా వినియోగిత సేవల చట్టాలపై అవగాహన ఉండాలని, ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. పర్మినెంట్ లోక్ అదాలత్ అందించే తీర్పు.. భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పుతో సమానమని, పర్మినెంట్ లోక్ అదాలత్ (పిఎల్ఏ) ద్వారా ఫిర్యాదుదారులు ఎలాంటి కోర్టు ఖర్చులు లేకుండా సత్వర న్యాయ పరిష్కారం అందివ్వడం జరుగుతుందని.. గౌరవ పర్మనెంట్ లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్ పేర్కొన్నారు.శనివారం స్థానిక ఎస్.వి. ఇంజనీరింగ్ కళాశాల సెమినార్ హాల్ నందు .. "శాశ్వత లోక్ అదాలత్" ఆధ్వర్యంలో.. పర్మనెంట్ లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్ అధ్యక్షతన ప్రజా వినియోగిత సేవా రంగాల్లో న్యాయ సేవలపై.. ఎస్.వి. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్లు, స్టూడెంట్ కు సిబ్బంది కి అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పర్మనెంట్ లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. "పర్మనెంట్ లోక్ అదాలత్" అనే వ్యవస్థ ఇద్దరు వ్యక్తుల (%జ్ఞుఖీఅవం%) మధ్య వివాదం (ఏ ఇతర కోర్టులో పెండింగ్ లేని) కలిగివున్న వారందరికి ఎలాంటి కోర్టు ఖర్చులు లేకుండా సత్వర న్యాయ పరిష్కారం అందించే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేయడమైనదన్నారు. కడప జిల్లా కోర్టు ఆవరణంలో ఉన్న ఈ వ్యవస్థ.. రాష్ట్ర హైకోర్టు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక చట్టమునకు లోబడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రభుత్వంచే ఏర్పాటు చేయబడినదన్నారు. ఈ పర్మినెంట్ లోక్ అదాలత్ అందించే తీర్పు.. భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పుతో సమానమన్నారు. మరిన్ని పూర్తి వివరాలకు జిల్లా కోర్టు ఆవరణలోని పర్మనెంట్ లోక్ అదాలత్ కార్యాలయంలో సంప్రదించవచ్చని లేదా సెల్ నెంబర్లు : 8639684279, 9963731698 లకు కాల్ చేసి చట్టముపై సరైన అవగాహన పొందవచ్చని తెలియజేశారు.

# వాలంటీర్ల వేతనాల్లో కోతలు

## –లబోదిబోమంటున్న వాలంటీర్లు



ప్రొద్దుటూరు, అర్బన్,డిసెంబర్ 2 ప్రభాతవార్త : జగనన్న ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాల్లో భాగంగా వాలంటీర్ల వ్యవస్థను తీసుకువచ్చి దాదాపు రెండున్నర లక్షల మంది నిరుద్యోగులకు జీవనోపాధిని కల్పిస్తున్నారు. జగనన్న ప్రభుత్వానికి వెన్న ముకగా ఉన్న వాలంటీర్లకు నెలకి 5000 చొప్పున గౌరవ వేతనాన్ని ఇస్తున్నారు. ఈ వేతనం మీదనే ఆధారపడి జీవిస్తున్న వాలంటీర్లు ఎందరో. దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించకపోవడం అన్న చందంగా గోపవరం సచివాలయం 5లో వాలంటీర్ల గౌరవ వేతనాలు ఉన్నాయి గోపవరం సచివాలయం-5 పంచాయతీ కార్యదర్శి సెలవు పై వెళ్లడంతో గోపవరం సచివాలయం సచివాలయం -2 పంచాయతీ కార్యదర్శి అయిన సునీల్ కుమార్ ని ఇన్చార్జిగా నియమించడం జరిగింది. శుక్రవారం వాలంటీర్ల వేతనాలు జమ అయ్యాయి. నవంబర్ నెలలకు సంబంధించి వాలంటీర్లు వేతనాల్లో భారీ కోతలు విధించినారు. విధించిన కోతుల్లో కూడా వ్యత్యాసం ఉండడం గమనార్హం. ఎందుకని అడిగితే మీ అటెండెన్స్ తక్కువగా ఉందని పంచాయతీ కార్యదర్శి తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారంలో మూడు రోజులు బయోమెట్రిక్ వేయాలనే నిబంధన ఉంది. సచివాలయానికి వెళ్ళినప్పుడు కొన్నిసార్లు సర్వర్ పని చేయకపోవడం వల్ల తమ బయోమెట్రిక్ శాతం తక్కువగా ఉందని, క్షేత్రస్థాయిలో కష్టపడుతున్న తమ గౌరవ వేతనాల్లో కోతలు విధించడం సమంజసం కాదని వాలంటీర్లు వాపోతున్నారు. సచివాలయ సిబ్బంది చేయాల్సిన పనులను కూడా వారి లాగిన్ లు పాస్వర్డ్ లు వాట్సాప్ గ్రూప్ లో పెట్టి వాలంటీర్లచే చేయించడం గమనార్హం. స్పందనలో వచ్చిన ఫిర్యాదులు కూడా పంచాయతీ కార్యదర్శి లాగిన్ లో వాలంటీర్లు ఫిర్యాదుదారుని ఇంటి వద్దకు వెళ్లి ఫోటో దిగి బయోమెట్రిక్ వేపించమని వాలంటీర్లను ఆదేశిస్తున్నారు. సచివాలయ సిబ్బంది తాము చెప్పిన పని చేయకపోతే తీసివేస్తాము, మెమోలు జారీ చేస్తామని వాలంటీర్లను బెదిరిస్తున్నారు. గోపవరం సచివాలయం 5 యానాది కాలనీలో ఉన్నందున లింగా రెడ్డి నగర్ లో ఉంటున్న వాలంటీర్లు ఆటోలలో వెళ్లి రావడానికి రోజుకు 60 రూపాయలు ఖర్చవుతుంది. ఆటో ఖర్చు గౌరవ వేతనాల్లో కోత విధించడం వల్ల వాలంటీర్లు ఎలా బ్రతకాలంటు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గౌరవ ఎమ్మెల్యే సారూ తమ సమస్యలను పరిష్కరించాలంటూ వాలంటీర్లు వేడుకుంటున్నారు.

### ఈవీఎంల ద్వారా ఓటు వేసే విధానాన్ని ఓటర్లకు వివరించండి
### - ఈవీఎం ప్రదర్శన కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్

రాయచోటి, డిసెంబరు 2, ప్రభాతవార్త: ఈవీఎం ద్వారా ఓటు వేసే విధానాన్ని ఓటర్లకు శనివారం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ గిరీష పీఎస్ వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఈవీఎం ప్రదర్శన కేంద్రంలో కొంత మంది ప్రజలకు ఓటు వేసే విధాన్ని చూపించారు. ఈవీఎం ప్రదర్శన కేంద్రంలోకి వచ్చిన ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈవీఎం ద్వారా ఓటు వేసే విధానాన్ని వివరించాలని ప్రదర్శన కేంద్రంలో ఉన్న సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ సత్యనారాయణ, ఏవో బాలకృష్ణ, ఎన్నికల సెల్ అధికారులు, ఇతర పోలింగ్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



## శ్రీవారి ఆలయంలో లక్ష దీపోత్సవం
### :కన్నుల పండువగా లక్షదీపోత్సవం

బద్వేలు అర్బన్ ,డిసెంబర్ 2 ప్రభాతవార్త : కార్తీకమాసం పురస్కరించుకుని పట్టణంలో సిద్దవటం రోడ్డులో వెలసి శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి,అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో శనివారం ఆలయ నిర్వాహకులువల్లంకొండు వెంకటరమన, మరియు నిమ్మకాయల గురివిరెడ్డి , ఒడిసిపాటి అంకయ్య, తాతనబోయిన వెంకటసుబ్బయ్య,చీదల రమణయ్య, మాదపూరు రమణ, సిద్దయ్య, తోపాటు పలువురు కమిటి సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం లక్షదీపోత్స వం, సహస్రనామ దీపాలంకరణ కార్యక్రమాన్ని ఆలయ పూజారి వీరేశాచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. పలువురు మహిళలందరూ కార్తీక దీపాలను ఆలయ ప్రాంగణమంతా ఉంచి తమ భక్తిని చాటుకున్నారు. అనంతరం లక్షదీపోత్స వం, కార్తీకమాస విశిష్టతను ఆలయ పూజారి వివరించారు. అలాగే లక్షదీపోత్స వంలో పాల్గొన్న వారికి ఆలయ కమిటి వారు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు డైరెక్టర్ చంద్రశేఖర్, సత్యనారాయణ, వల్లంకొండు రాఘవేంద్ర, అనిత్, సురేష్, హరిష్ , సాయి , బంటి ,శేషయ్యతో మస్తాన్ రాజా, వసంత, సువర్ణ, ధనలక్ష్మి, పబ్బతి శ్రీదేవి, వసంతలక్ష్మి, రుక్మిణి, సౌజన్యతో పాటు పలువురు కమిటి సభ్యులు పాల్గొన్నారు.



# ఇళ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న దొంగ అరెస్ట్

### - రూ.10.05లక్షలు విలువైన బంగారు ఆభరణాలు స్వాధీనం
### - విలేకరుల సమావేశంలో డీఎస్పీ



కడప క్రైం, డిసెంబరు 2, ప్రభాతవార్త: కడప నగరంలోని చిన్నచౌకులో వరుస ఇళ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న శంకరాపురం రాములగుడివీధికి చెందిన గెడె కృష్ణకుమార్ అనే దొంగను చిన్నచౌకు పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద రూ.10.05లక్షలు విలువైన బంగారు ఆభరణాలు, కట్టర్, ఇతర సామగ్రి స్వాధీనం చేసుకున్నట్లు కడప డీఎస్పీ షరీఫ్ తెలిపారు. స్థానిక చిన్నచౌకు పోలీసు స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. గత ఏడాది కాలంగా చిన్నచౌకులోని 6 ఇళ్లలో చోరీ చేసినట్లు బాధితులు చిన్నచౌకు పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు తన ఆదేశాలతో చిన్నచౌకు సీఐ నరసింహారెడ్డి, సిబ్బంది, ఎస్సైలు ప్రత్యేక టీంను ఏర్పాటు చేసి దొంగతనాలు అరికట్టేందుకు వారితో పాటు ఈ ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా రాబడిన సమాచారం మేరకు శుక్రవారం మధ్యాహ్నం స్థానిక తిరుపతి-తాడిపత్రి రహదారి మార్గంలోని చలమారెడ్డిపల్లె వద్ద అనుమానంగా తిరుగుతున్న కృష్ణకుమార్‌ను అరెస్టు చేసి విచారించగా శంకరాపురంలో 8 ఇళ్లలో చోరీకి పాల్పడడం జరిగిందని ఆరు ఇళ్లలో చోరీ చేసినట్లు విచారణలో ఒప్పుకోవడం జరిగిందన్నారు. ఇతని వద్ద నుంచి ఒక 12 తులాలు బంగారు, 1.7 కేజీలు వెండి వస్తువులను, ఇతర సామగ్రి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ముద్దాయిని అరెస్టు చేయడంలో కృషి చేసిన సీఐ నరసింహారెడ్డి, ఎస్సైలు తులసీనాగప్రసాద్, రవికుమార్, ఏఎస్సై ప్రసాద్, సుబ్బరాజు, హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్, పోలీసు సిబ్బందిని అభినందించడంతో పాటు వారికి రివార్డుల విషయంలో ఎస్పీకి సిఫార్సు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కమాండ్ కంట్రోల్ సీఐ వెంకటేశ్వర్లు, వారి సిబ్బంది పాల్గొన్నారు.

## జీతాలు అందక ఇబ్బంది పుడుతున్న గ్రీన్ అంబాసిడర్లు శీర్షిక పై ఖండన

వీరబల్లి,డిసెంబర్02,ప్రభాత వార్త:



వీరబల్లి మండల కేంద్రంలో పని చేస్తున్న గ్రీన్ అంబాసిడర్లు ఆరోగ్యాన్ని లెక్క చేయకుండా విధులు నిర్వహిస్తున్నట్లు అదేవిధంగా జీతాలు అందక ఇబ్బందులు పడుతున్న అనే శీర్షిక వార్త పత్రిక లో శనివారం వెలువడిన నేపధ్యంలో ఎంపీడీఓ మల్లీశ్వరి ఈఓపిఆర్‌డి రామ చంద్రారెడ్డి లు ఖండించారు. వారు ప్రభాత వార్తతో మాట్లాడుతూ గ్రీన్ అంబాసిడర్లు జీతీల విషయంలో ఇప్పటి వరకు చెల్లించామని అధనంగా కూడా ఆరోగ్య విషయాలకు ఇవ్వడం జరిగిందన్నారు. అంతేగాక వారు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమమంలో ఆపరేషన్ చేయించుకొని ఇంటిదగ్గర వారికి ఒక నెల సెలవు కూడా ఇవ్వడం జరిగిందన్నారు వారు విధులకు హాజరుకాని సమయంలో ఇతర కూలీల దగ్గర పని చేయించుకోవడం జరిగిందన్నారు. వారు ఇచ్చిన పేపరు ప్రకటన వాస్తవాలు కాదని అవాస్తవాలు అని వారు ఖండించారు. గతంలో కూడా విధులకు సక్రమంగా హాజరు కాలేదన్నారు. వారికి స్థానిక సర్పంచ్ జయరాణెమ్మ విధులు సక్రమంగా చేసుకోసుకోవాలని హెచ్చరించడం జరిగిందన్నారు. ఇప్పటికైనా సక్రమంగా వచ్చి విధులు నిర్వహించపోతే పై అధికారులతో మాట్లాడి వారిని తొలగించి వారి స్థానంలో ఇతరులను నియమిస్తామని వారు పేర్కొన్నారు.

## షాపింగ్ కాంప్లెక్స్ పనులను పరిశీలించి రెవేన్యూ, మున్సిఫల్ అధికారులు

రాయచోటి,డిసెంబర్02,ప్రభాత వార్త:



జిల్లా కలెక్టర్ గిరీష పియస్ ఆదేశాల మేరకు రాయచోటి మున్సిపాల్టి పరిధిలో చేపట్టనున్న పార్కులు, షాపింగ్ కాంప్లెక్సు కొరకు చదును చేస్తున్నటువంటి పనులను శనివారంమున్సిపల్‌కమీషనర్‌గంగప్రసాద్, తహశీల్దారు ప్రేమంత్ కుమార్ లు పరిశీలించారు. జిల్లా కలెక్టర్ సూచించిన604,61 సర్వే నెంబరులలో ఉన్నటువంటి నిర్మాణాలను తొలగించి పార్కులకు కావాల్సిన ఏర్పాట్లును కూడా చేస్తున్నట్లు వారు తెలియజేశారు. అభివృద్ధికి కేటాయించిన సర్వే నెంబర్‌లలో ఎవ్వరైనా కబ్జా చేసిన, అక్రమ కట్టడాలు చేపట్టినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

## సేవా కార్యక్రమంలో దూసుకుపోతున్న మానవత స్వచ్ఛంద సేవా సంస్థ

రాయచోటి,డిసెంబర్02,ప్రభాత వార్త:

సుండుపల్లె మండలం బెస్తపల్లె దగ్గర ఆగి వున్న ద్విచక్రవాహన దారుడు రామచంద్ర నాయర్ ను తిరుపతి నుండి సుండుపల్లె కి వస్తున్న ఆర్టీసీ బస్సు డీ కొట్టడంతో తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన రామచంద్ర నాయక్‌ను ఆసుపత్రికి తరలించేందుకు 108 కు పోన్ చేసి నప్పటికీ సకాలంలో సంఘటనా స్థలానికి చేరుకోలేక పొయింది. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వారికి చరవాణి ద్వారా సమాచారం ఇవ్వడంతో హుటా హుటిన అంబులెన్స్ చోదకుడు చంటి ప్రమాద సంఘటనా స్థలానికి చేరుకొని రామచంద్ర నాయక్ ను రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యుల సలహా మేరకు తిరుపతి కి తరలించారు. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించిన మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ను అభినందించారు. జరిగిన సంఘటన పై కేసు నమోదు చేసిన సుండుపల్లె పోలీసులు.

## బీటెక్‌రవిపై మండిపడ్డ లింగాల మండల నాయకులు

పులివెందుల, డిసెంబర్ 02, ప్రభాతవార్త :



ఈజీగా డబ్బులు సంపాదించడం కోసం కొందరు స్పీడ్‌బ్రేకర్ల వద్ద అడ్డుకుంటారు.. అదే ఈజీగా డబ్బులు సంపాదించడం కోసం బీటెక్ రవి జూదం, క్రికెట్, బెట్టింగ్, ల్యాండ్ పంచాయతీలు చేస్తుంటారని, అటువంటి వ్యక్తులు వైఎస్ఆర్‌సీపీ నాయకుల గురించి మాట్లాడడం తగదని లింగాల మండల వైఎస్ఆర్‌సీపీ నాయకులు ధ్వజమెత్తారు. పోలీసులు తప్పుడు కేసులు పెట్టలేదని కాణిపాకం దగ్గర ప్రమాణం చెయ్యాలని చెబుతున్నాడని, అంతదూరం అవసరం లేదు మీ కసునూరులో ఉండే ఏ గుడికైనా, అంకాలమ్మగూడూరులో ఉండే అంకాలమ్మగుడిలో అయినా నాకు క్రికెట్ బుకీ, బెట్టింగ్‌లతో సంబంధం లేని ప్రమాణం చేయగలవా అని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో లింగాల మండల కన్వీనరు సుబ్బారెడ్డి, వైకాపా నాయకుడు మల్లికార్జునరెడ్డి, అంబకపల్లె బాబురెడ్డి, ఎగువపల్లె గంగాధర్‌రెడ్డి, కర్ణపాపాయపల్లె రమేష్‌రెడ్డి, బోనాల నిరంజన్‌రెడ్డి, లోపట్నూతల భూషణ్‌రెడ్డి, చిన్నకుడా నాగేంద్రనాథరెడ్డి, రామట్లపల్లె జగన్‌మోహన్‌రెడ్డి, సారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, బండి వెంగళ్‌రెడ్డి, గంగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్పస్వామి 38వ మండల పూజ

పులివెందుల, డిసెంబర్ 02, ప్రభాతవార్త : పులివెందుల పట్టణంలో వెలసిన శ్రీమిట్టమల్లేశ్వరస్వామి దేవస్థానం నందు 38వ అయ్యప్పస్వామి మండల పూజను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హరిహరసుతునికి ఉదయం నుండి ప్రత్యేక పూలు, అభిషేకాలు చేశారు. మధ్యాహ్నాం భక్తులకఅన్నదానం నిర్వహి ంచారు.





సాయంత్రం వేలాదిగా తరలివచ్చిన అయ్యప్పమాలధారుల నడుమ పట్టణంలో ఊరేగింపు వేడుకగా సాగింది. కోలాటాలు, కేరళ వాయిద్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తులందరికీ చింతకుంట మహేశ్వర్‌రెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మధ్యాహ్నాం అన్నదానం చేశారు. రాత్రికి మహేష్, రాజశేఖర్‌గుప్తా, సుబ్రహ్మణ్యం బృందం ఆధ్వర్యంలో అల్పాహార ప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటి సభ్యులు చర్యలు తీసుకున్నారు.

## పాడా ఓఎస్డీకి సన్మానం

పులివెందుల రూరల్, డిసెంబర్ 02, ప్రభాతవార్త :



పులివెందులలోని మార్కెట్‌యార్డు వద్ద ఉన్న ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం నిధులు చేసింది. అలాగే ఆలయ కాంపౌండ్ కోసం మార్కెట్‌యా ర్డుకు సంబంధించిన కొంత ఖాళీ స్థలం నుండి గుడికి కేటాయించినందుకు సీఎంకు, ఎంపీకి ఆలయ కమిటి సభ్యులుప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇందుకు కృషి చేసినపాడాఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్,మార్కెట్‌కమిటి ఛైర్మన్ చిన్నప్ప, తదితరులకు ఆలయ కమిటి సభ్యులు ఘనంగా సన్మానించారు.

## అర్హులందరు ఓటుకోసం నమోదు చేసుకోవాలి



పులివెందుల రూరల్, డిసెంబర్ 02, ప్రభాతవార్త : 18ఏళ్లు నిండిన అర్హులందరు ఓటు కోసం నమోదు చేసుకోవాలని 22వ వార్డు కౌన్సిలరు లక్ష్మిభార్గవి అన్నారు. శనివారం వార్డు పరిధిలో ఇంటింటికి వెళ్లి ప్రజలతో ముఖాముఖిగా ఆమె మాట్లాడారు. ఆదివారం కూడా ఓటరు నమోదు క్యాంపు ప్రతి సచివాలయంలో నిర్వహిస్తారన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

==

## ప్రజా సమస్యలపై దృష్టి సారించండి

వేంపల్లె, డిసెంబర్ 02, ప్రభాతవార్త :



ప్రజా సమస్యలపై సంబంధిత ఆయా శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటిని సత్వరమే పరిష్కరించాలని జడ్పీటీసీ సభ్యుడు ఎం.రవికుమాం రెడ్డి, ఎంపీపీ లక్ష్మిగాయత్రిలు ఆదేశించారు. శనివారం వేంపల్లె ఎంపీడీవో కార్యాలయ సభా భవనంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు పంపిణీ చేస్తున్న రేషన్, తదితర నిత్యావసర వస్తువులు సక్రంగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పట్టణ పరిధిలో పలు సమస్యలను ఎంపీటీసీలు వారి దృష్టికి తీసుకువెళ్లారు. అందుకు స్పందిస్తూ ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి ఏదైనా సమస్య తీసుకుని వస్తే వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సంపతి దివిజ, తహసీల్దారు చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీలు రమణమ్మ, బాబాషరీఫ్, ఎంపీటీసీలు కటిక చంద్రశేఖర్, మణిగోపాల్‌రెడ్డి, హబీబుల్లా, రాజ్‌కుమార్, భారతి, రహంతుల్లాఖాన్, బ్రహ్మయ్య, శివశంకర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు అసానయ్య, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సాఫీగా సాగిన సామాజిక తనిఖీ ఓపెన్ పోరం

### అర్హులందరికీ ఉపాధా పనులు కల్పించాలంటూ సమావేశంలో ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ రెడ్డి

వీరబల్లి,డిసెంబర్ 02 ,ప్రభాత వార్త:



మండలంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద శనివారం నిర్వహించిన సామాజిక తనిఖీ బహిరంగ సభ సాఫీగా ముగిసింది. ఈ కార్యక్రమము ఎంపీడీఓ మల్లీశ్వరి ఆద్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి డ్వామా పీడీ మద్దిలేటి హాజరయ్యాయరు. అనంతరం సామాజిక తనిఖీ బృందం సభలో చదివి వినిపించిన ఫీల్డ్ అసిస్టెంట్ పనుల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మండలంలోని గ్రామాలోనికి వెళ్లి కూలీలను విచారించి పనుల వద్దకు వెళ్లి సుమారు 8కోట్ల రూపాయలకు సంబంధించిన పనులను పరిశీలించడం జరిగిందని తెలిపారు. హౌసింగ్, సచివాలయాలు, సిసి రోడ్లు వంటి పనులను కూడా చేశారని తెలిపారు. ఈ కార్యక్రమమంలో ఎపీడీలు ప్రతాప్ స్వామి, రెడ్డెయ్య నాయుడు, అంబుడ్స్ మెన్ శివ ప్రకాశ్, డివిఓ ప్రకాశ్, ఏపీఓ నాగరాజు, ఈసి సూర్యకుమార్ రెడ్డి, సిఆర్‌పి చంద్రమోహన్. సోషన్ ఆడిట్ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు, టిక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ మృతదేహం లభ్యం

కొండాపురం, డిసెంబర్ 02, ప్రభాతవార్త :



కొండాపురం మండలంలోని గండికోట ప్రాజెక్టు వెనుక జలాలలో మహిళ మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. ఎస్సై యోగేంద్ర తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయికొండాపురం చిత్రావతి రైల్వే బ్రిడ్జి పక్కన నీటిలో శనివారం ఉదయం మహిళ మృతదేహం లభ్యమైందన్నారు.ప్రొద్దుటూరుమండలం కాదర బాదర గ్రామానికి చెందిన శింగనమల లక్ష్మికాంతమ్మ(52)గా గుర్తించినట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు చెప్పారు.మృతదేహాన్నిపోస్టుమార్టంనిమిత్తం తాడిపత్రి ఆసుపత్రికి తరలించినట్లు ఆయన చెప్పారు.


## వైసిపి పాలనలో దళితులకు అన్యాయం



రామసముద్రం, డిసెంబర్ 2 ప్రభాతవార్త : వైసిపి ప్రభుత్వ పాలనలో దళితులకు అన్యాయం జరిగిందని రాష్ట్ర ఎస్‌సిసెల్ కార్యదర్శి శివశంకర్ అన్నారు. చిత్తూరు జిల్లా కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో రాష్ట్ర ఎస్‌సి సెల్ అధ్యక్షులు ఎంఎస్‌రాజు ఆధ్వర్యంలో శనివారం దళిత శంఖారావం సభలో శివశంకర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి హాయాంలో ఎస్‌సి, ఎస్‌టిలకు ప్రత్యేక గుర్తింపు, ఆర్థికసాయం అందించారని తెలిపారు. వైసిపి ప్రభుత్వంలో అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వాన్ని దగ్గరలోనే సాగనంపడానికి దళితులు అందరనూ ఐక్యంగా ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్‌సిసెల్ అధ్యక్షులు బాలాజి పాల్గొన్నారు.

## కారు, ట్రాక్టర్ ఆటోను ఢీకొని మహిళ దుర్మరణం

మదనపల్లెక్రైం, డిసెంబర్ 2 ప్రభాతవార్త :



మదనపల్లె- వాల్మీకిపురం రోడ్డు సిటిఎం కంకర ఫ్యాక్టరీ వద్ద శనివారం కారు, ట్రాక్టర్ కలసి ఆటోను ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో వాల్మీకిపురం ఇందిరమ్మకాలనీకి చెందిన నాగేషు భార్య లక్ష్మిదేవి (52) దుర్మరణం చెందింది. ఈప్రమా దంలో ఆటోలో ప్రయాణీస్తున్న మహేష్‌బాబు తోసహా నలుగురికి తీవ్ర గాయాలు కాగా లక్ష్మిదేవి మృతిచెందింది. గాయపడ్డ బాధితు ల్ని జిల్లా ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయ పడ్డ వారిలో లక్ష్మీనారాయణ(36), భార్య శ్వేత(35) పరిస్థితి విషమంగా ఉంది. కారులో ప్రయాణీ స్తున్నబాగేపల్లికుచెందిన వెంకటేష్(27) ,మహేష బాబులు జిల్లాఆసుపత్రిలోచికిత్సలు పొందుతున్నారు.

## మాలేనత్తంలో వైనీడ్స్ ఏపి జగనన్న

రామసముద్రం, డిసెంబర్ 2 ప్రభాతవార్త : రామసముద్రం మండలం మాలేనత్తం పంచాయితీలో వైనీడ్స్ ఏపి జగనన్న కార్యక్రమాన్ని ఎంపిపి కుసుమకుమారి, కొండూరు క్రిష్ణారెడ్డిల అధ్యక్షతన జరిగింది. ముఖ్యమంత్రి చెప్పిన మాట ప్రకారం నవరత్నాల పేరుతో సంక్షేమ పథకాలన్నీ పేదలకు అందే విధంగా పాలన కొనసాగించారని అన్నారు. ఈ సందర్భంగా మండల నాయకులచే జెండావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కేశవరెడ్డి, నందరెడ్డి, రాధారెడ్డి, గంగిరెడ్డి, రామచంద్రరాజు, క్రిష్ణప్ప, భాస్కర్ సచివాలయ సిబ్బంది, పోలీస్‌సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మాటల్లో నిజాలు లేవు



ం మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 2, ప్రభాత వార్త : ఎమ్మెల్యే మాటల్లో నిజాలు లేవని తన అసమర్థతను ప్రక్క వారిపై నెట్టడం ఎమ్మెల్యే కు పరిపాటిగా మారిందను మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి విమర్శించారు. శనివారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ 3 నెలల కాలంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచే అవకాశం వున్నా గత 10 సంవత్సరముల కాలంలో ఎమ్మెల్యే గా వున్న రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఏనాడూ పట్టించుకోకుండా గత పాలకుల అశ్రద్దే నేటి ప్రొద్దుటూరు అపరిశుభ్రతకు కారణం అని మాట్లాడటం సరికాదన్నారు. పారిశుధ్య కార్మికులు చేస్తున్న శ్రమవల్లే ఈమాత్రం ప్రొద్దుటూరు బాగుందని తెలిపారు. ప్రస్తుత ఎమ్మెల్యేకు డబ్బు మీద ఉన్న శ్రద్ద అభివృద్ధిమీద లేదని విమర్శించారు. వారు చేసే అవినీతిలో అధికారుల హస్తం ఉండడం వల్ల క్రిందిస్థాయి అధికారులను దండించలేకున్నారన్నారు. పారిశుధ్యాన్ని బాగుపరచాలాంటే కేవలం 3నెలల సమయం చాలని స్పష్టం చేశారు. గతంలో తాను ఎమ్మెల్యేగా వున్న సమయంలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఎమ్మెల్యే నోటి నుండి వచ్చే ఏమాటలో నిజం ఉండదన్నారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, మాజీ కౌన్సిలర్ వెంకటకొండయ్య, మాజీ టిడిపి పట్టణాధ్యక్షులు ఘంటసాల వెంకటేశ్వర్లు, శివాలయం మాజీ పాలక మండలి సభ్యులు పల్లా శంకర్ నారాయణ, నాయకులు టప్పా మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకొంటున్న రాయల్‌క్రాఫ్ట్ బజారు

మదనపల్లె, డిసెంబర్ 2 ప్రభాతవార్త :



పట్టణంలోని మిషన్‌కాంపౌండ్‌లో ఏర్పాటు చేసిన రాయల్‌క్రాఫ్ట్ బజార్, చేనేత హస్తకళా ప్రదర్శన, అమ్మకాలు వినియోగదారులను అకట్టుకొంటున్నాయి. గత 15రోజుల క్రితం మిషన్‌కాంపౌండ్‌లో చేనేత హస్తకళ ప్రదర్శన అమ్మకాలను ఏర్పాటు చేశారు. ఈ హస్తకళా ప్రదర్శనలో పలు రకాల డ్రస్‌మెటీరియల్స్, పర్నీచర్స్, బెంగాళిశారీస్, టవల్స్ అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. నిర్వాహకులు నాణ్యమైన అనేక వస్తువులు, బట్టలు, దుస్తులు అమ్మకానికి ఉంచారు. కొనుగోలు దారులతో మిషన్‌కాంపౌండ్ కిటకిటలాడుతోంది. ముఖ్యంగా లేడీస్ టాప్స్, స్కట్స్, ఒక్కగ్రాము గోల్డ్ జ్యువలరీస్, హైదరాబాద్ పెరల్స్, శారీస్, బెంగాలి శారీస్, మైసూర్ పెయింటింగ్స్, టెర్రకోట ఐటమ్స్, కళంకారి శారీస్ తదితర వస్తువులను అమ్మకాలకు ఉంచారు.

## ప్రాంగణ ఎంపికల్లో ఆదిత్య విద్యార్థులకు ఉద్యోగాలు


మదనపల్లె, డిసెంబర్ 2 ప్రభాతవార్త :



పట్టణ సమీపంలోని వలసపల్లె వద్ద ఉన్న ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 15మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి తెలిపారు. కళాశాలలో బిటెక్ నాల్గవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ట్యాప్ అకాడమి బెంగుళూరు వారు నిర్వహించిన ఎంపికల్లో విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారన్నారు. ఈ డ్రైవ్‌లో టాప్ అకాడమి హెచ్‌ఆర్ సుపియాఖాన్ పాల్గొన్నారు. ఎంపికైన విద్యార్థులకు ఏడాదికి రూ.4లక్షల ప్యాకేజి ఇవ్వబడుతుందన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్‌బాబు, టిపిఓ మనోజ్‌కుమార్, ప్లేస్‌మెంటు కోఆర్డినేటర్ పి.లోకేష్ మునికుమార్‌లు విద్యార్థులను అభినందించారు.

## జాతీయ స్థాయి పోటీలకు శ్రీవేద విద్యార్థి

మదనపల్లె, డిసెంబర్ 2 ప్రభాతవార్త :



అండర్-14 బాలబాలికల అథ్లటిక్స్ జాతీయస్థాయిలో జరిగే పోటీలకు శ్రీవేద పాఠశాల విద్యార్థి ప్రశాంత్ ఎంపికైనట్లు స్కూల్ కరస్పాండెంట్ లక్ష్మన్‌రెడ్డి, చైర్మెన్ ఆర్.రామ్మోహన్‌రెడ్డిలు తెలిపారు. శనివారం వారు విలేకర్లతో మాట్లాడుతూ గతనెల 23, 24న గుంటూరులోని నాగార్జున యూనివర్శిటిలో జరిగిన అండర్-14 బాలబాలికల అంతర్‌రాష్ట్ర పోటీలలో శ్రీవేద పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి ఉత్తమ ప్రతిభ కనపరచి 200మీటర్ల పరుగుపందెంతో ద్విదీయస్థాయం, అదే విధగా 400మీటర్ల పరుగుపందెంలో మొదటిస్థానం సాధించారన్నారు. ప్రతిభ కనపరచినందుకు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడన్నారు. ఈ నెల 16నుంచి 20వరకు ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో జాతీయస్థాయిలో పోటీల్లో పాల్గొనున్నట్లు తెలిపారు.విద్యార్థి ఎంపికపై ప్రిన్సిపాల్ ఉపేంద్ర, పిఈటి మహేంద్ర, ఉపాధ్యాయులు అభినందించారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో పనితీరు మెరుగుపడాలి


### ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ధనలక్ష్మి

మదనపల్లె, డిసెంబర్ 2 ప్రభాతవార్త :



అంగన్‌వాడీ కేంద్రాల్లో కార్యకర్తల పనితీరు మెరుగుపడాలని శిశుసంక్షేమశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ధనలక్ష్మి తెలిపారు. శనివారం రూరల్ మండలంలోని అంకిశెట్టిపల్లి అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వం మంజూరు చేసే పౌష్టికాహారాన్ని పిల్లలకు, గర్భవతులకు సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. పౌష్టికాహార పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరిగినా ఉపేక్షించేది లేదన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల సంఖ్యపెంచి హాజరు పట్టికను సక్రమంగా నిర్వహించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి సూపర్‌వైజర్లు కృషి చేయాలన్నారు. పిల్లలు, గర్భవతులు ఆరోగ్యవంతులుగా ఉండేందుకు ప్రతి కార్యకర్త చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. హాజరు పట్టిక, రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ సుజాత, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సీలకు అన్యాయం చేస్తున్న జగన్ సర్కార్



కడప కార్పొరేషన్, డిసెంబరు 2, ప్రభాతవార్త: రాష్ట్రంలో 1.10కోట్ల ఎస్సీ జనాభాను జగన్ సర్కార్ నిర్లక్ష్యం చేస్తోందని సంక్షేమ పథకాలు, ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు ఇవ్వకుండా చేస్తోందని బీజేపీ జిల్లా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మీనారాయణరెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు శ్రీరాములు, జిల్లా ఉపాధ్యక్షుడు ఆది వెంకట సుబ్బయ్యలు విమర్శించారు. ఎస్సీ కాలనీఓల మౌలిక వసతులు, స్మశాన వాటికలు ఏర్పాటు చేయలేదని ఉద్దేశపూర్వకంగా ఎస్సీలను 20 ఏళ్లు వెనక్కి నెట్టేసిందని మండిపడ్డారు. ఆది వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో శనివారం కడప ఆలంఖాన్‌పల్లె ఎస్సీ కాలనీలో పర్యటించారు. అక్కడ వారిని సన్మానించారు. ఆది వెంకట సుబ్బయ్యకు ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు అందించారు. ఈ సందర్భంగా విలేకరులతో వారు మాట్లాడుతూ బీజేపీ పాలనలో దేశం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందన్నారు. ఏపీలో కోటి 40 లక్షల మందికి ప్రతి నెలా 5 కిలోల బియ్యం కేంద్రం అందిస్తోందన్నారు. 52 లక్షల గృహాలకు రూ.22వేల కోట్లనడు ఉచితంగా మంచినీటి కుళాయిలు మోదీ సర్కార్ ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో బబీజేపీ ఇన్‌ఛార్జి అనంత కేశవ, రవవీంద్రనగర్ మండల అధ్యక్షులు హరినారాయణరావు, జిల్లా కార్యదర్శి ఎస్సీ మోర్చా జిల్లా ఇన్‌ఛార్జి శాలివాహన, హరికృష్ణ పాల్గొన్నారు.

==========

## గుర్తు తెలియని మృతదేహనికి అంత్యక్రియలు

### -మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 2 ప్రభాత వార్త:



ఎర్రగుంట్ల రోడ్డులోని భారత్ హాల్ వెనుక వైపునగల నీటి గుంతలో పడి గుర్తు తెలియని వృద్ధుడు (70) మరణించగా పోలీస్ సిబ్బంది పత్రిక ప్రకటన ఇవ్వగా బంధువులు ఎవరు లేకపోవడంతో అంతిమ సంస్కరణలు చేయడానికి ఎవరు ముందుకు రాకపోవడంతో మేఐహెల్ప్యు ఫౌండేషన్ చైర్మన్ మోరె లక్ష్మణ్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి శనివారం ఈరోజు హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు.ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు,భార్గవ్ సాయి(ఫౌండేషన్ ట్రేజరర్), శ్రీకాంత్, డి.శ్రీరామ్,సుబహాన్,సుమన్ బాబు మరియు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ అమ్మ శరణాలయం లోని వృద్ధులకు సహాయం చేయదలచినఎవరైనా దాతలు ఉంటే ఈ నెంబర్లను సంప్రదించ వలసిందిగా వారు కోరారు.

## ఓటర్ల జాబితా పరిశీలన

నిమ్మనపల్లె, డిసెంబర్ 2 ప్రభాతవార్త : నిమ్మనపల్లె మండలం బూత్‌లెవల్‌లో ఓటర్ల జాబితాను తహశీల్దార్ మంజుల ఆధ్వర్యంలో బిఎల్‌ఓలు శనివారం ఓటర్ జాబితాను గ్రామ గ్రామాన ఇంటింటా తిరిగి పరిశీలించారు.

## 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి

### - తహసీల్దార్ అరవింద్ కిశోర్



రామాపురం, డిసెంబరు 2, ప్రభాతవార్త: గ్రామ పంచాయతీ పరిధిలోని 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్క యువతీ యువకులు ఆదివారం లోపు ఆయా గ్రామాల పరిధిలోని పోలింగ్ కేంద్రాల వద్ద బీఎల్‌ఓలు ఉంటటారని వారి వద్ద ఓటు నమోదు చేసుకోవాలని తహసీల్దారు అరవింద్ కిశోర్ తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో బూతు లెవల్ అధికారులు ఓటరు నమోదు, చేర్పులు, మార్పుల విషయంలో ప్రత్యేక కార్యక్రమాన్ని పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు వారి పోలింగ్ కేంద్రాలలో బీఎల్వోలు ఉండి ఓటు నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. కావునా 18 సంవత్సరాలు నిండిన యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## బిఎల్‌ఓ కేంద్రాలను పరిశీలించిన ఆర్‌డిఓ

రాజంపేట అర్బన్, డిసెంబరు 2 ప్రభాతవార్త ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 2 రోజుల పాటు ఓటరు వెరిఫికేషన్‌పై జరుగుతున్న కార్యక్రమాలను రాజంపేట ఆర్‌డిఓ జి.రామక్రిష్ణారెడ్డి శనివారం పర్యవేక్షించారు. రెవెన్యూ డివిజన్ పరిధిలో బిఎల్‌ఒల పనితీరును తహశిల్దారులతో పర్యవేక్షిస్తూ అదేవిధంగా ఆకస్మిక తనిఖీలు కూడా చేపట్టారు. రాజంపేట మండలంలో బోయనపల్లె, నందలూరు మండలంలో పర్యటించారు. ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా బిఎల్‌ఒలు పనిచేయాలని తనిఖీ సందర్భంగా ఆదేశించారు. అదేవిధంగా తహశిల్దారులు కూడా ఆయా మండలాల పరిధిలో బిఎల్‌ఒల పనితీరును పరిశీలిస్తూ అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని ఆదివారం సాయంత్రం వరకు అన్నిస్థాయిల్లోరెవెన్యూఅధికారులు అంకితభావంతో పనిచేయాలని ఆర్‌డిఓ ఆదేశించారు.

## అయ్యప్పస్వామి దేవస్థానంలో కార్తీక మాసోత్సవాలు

రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 2 ప్రభాతవార్త రైల్వేకోడూరు పట్టణంలో వెలసిన శ్రీ అయ్యప్పస్వామి దేవస్థానంలో కార్తీక మాసోత్సవ



పూజలు ఘనంగా జరుగుతున్నాయని ఆలయ అర్చకులు సుదర్శన్‌శర్మ తెలిపారు. సివిఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రత్యేక భక్తుల సహకారంతో నిత్యం ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ప్రతిరోజు అయ్యప్పస్వామికి అభిషేకాలు, అర్చనలు, పడిపూజలు, ఇరుముడి, మాలదారణ వంటి కార్యక్రమాలు దేవస్థానంలో జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. భక్తులు పెద్దఎత్తున ఈ కార్యక్రమానికి హాజరు కావాలని తెలిపారు.

## భక్తి శ్రద్ధలతో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి పూజలు

గోపవరం,డిసెంబర్ 2 ప్రభాతవార్త;



మండలంలోని వల్లెరవారిపల్లెకు సమీపంలో వెలసిన స్వయంభూ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి కార్తీక మాసం మూడవ శనివారం భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజాభిషేకాలను నిర్వహించారు. పలు రకాలైన పూల మాలలతో చేసిన అలంకరణను కన్నుల పండుగగా భక్తులు దర్శించుకొన్నారు.ఈ ఆలయంలో వెలసిన శ్రీ నరసింహ స్వామిని దరి ్శంచు కొంటున్న వారి సమస్యలు వెంటనే పరిస్కారం అవుతున్నాయి.ఆలయ పూజారి పెంచలయ్య అందించే ఉత్తమ సేవల పట్లా భక్తులు ఆనందోత్సాహాలను వ్యక్తంచేస్తోన్నారు.స్వామి కార్యక్రమం వీడియో ద్వారా సుదూర ప్రాంతాలకు ప్రసారం అయింది. అనంతరం భక్తులకు తీర్ద ప్రసాదాలను పంపిణీ చేసారు.బి కోడూరు మండలం పందివీడుకు చెందిన చెన్నకృష్ణారెడ్డి ధర్మపత్ని ప్రమీల వీరి కుటుంబీకుల ఆర్దిక సహకారంతో ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం జరిగింది,గ్రహ దోషాలకు గురైన వారికోసం ప్రత్యేక పూజలను నిర్వహించారు.ఈ నెల 9న చివరి కార్తీక మాస సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు.

## రామాయణ, మహాభారత, భగవద్గీత ప్రవచనాలు

**తుపాకుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో రామాయణ, మహాభారత, భగవద్గీత ప్రవచనాలు**



పోరుమామిళ్ళ రూరల్, డిసెంబర్ 2ప్రభాతవార్త: అనంత విశ్వానికి ఆది గురువు నా భారతదేశమని, అనంత జీవకోటికి ఆది గ్రంథం నా సనాతన ధర్మని, నా దేశం భగవద్గీత, నా దేశం అగ్ని పునీత సీత, నా దేశం కరుణాంతరంగ, నాదేశం సంస్కార గంగ అని నొక్కి వక్కాణించిన ప్రముఖ రవి డాక్టర్ సి. నారాయణరెడ్డి వ్యాఖ్యలు అక్షర సత్యంలు అని టీటీడీ కడప జిల్లా ధర్మప్రచారం మండలి సభ్యులు తుపాకుల శ్రీనివాసులు అన్నారు.ఈధార్మికకార్యక్రమాల్లోజిల్లా ధర్మజాగరణ ప్రముఖుల బాల రంగయ్య, వివేకానంద చైతన్య సమితి వ్యవస్థాపకులు రామకృష్ణా శెట్టెం, గురులక్ష్మీ ఉమాదేవి, ఏకల్ అభియాన్ జిల్లా అధ్యక్షులు చెన్నకృష్ణయ్య, రామలక్ష్మమ్మ, రవణమ్మ, , వరమయ్య, సుభాషిణి, మద్దు రమణయ్య, బొల్లు రామమోహన్, గురప్ప, ఎక్కువ సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

## పుట్టగొడుగుల సాగుపై అవగాహన

రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 2 ప్రభాతవార్త



రైల్వేకోడూరు మండలంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన కళాశాలకు చెందిన శాస్త్రవేత్తలు ఆచార్యులు డాక్టర్ సిహెచ్ రూత్, డాక్టర్ కె.స్వరాజ్యలక్ష్మీలు వెంకటరెడ్డిపల్లె అరుంధతివాడలో పుట్టగొడుగుల సాగుపై ఐసిఎఆర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు తెలిపారు. అదేవిధంగా ఈ గ్రామంలో పుట్టగొడుగుల యూనిట్‌ను ప్రారంభించి అందుకు సంబంధించిన స్పాన్‌ను, ముషిపెల్లెట్స్‌ను అందజేశారు.పాలిథిన్‌కవర్స్, సుద్ధిచేసే కెమికల్స్‌ను, ఫార్మాలిన్ తదితర వస్తువులను రైతులకు ఒదజేసినట్లు డాక్టర్ రూత్ వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి శ్రీనివాసులు, ఆదర్శ రైతు హేమేశ్వర్‌రెడ్డి, వెంకటయ్య, మహిళలు, ఉద్యానకళాశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత సంకల్పయాత్రపై గ్రామస్థులతో సమీక్ష : జయప్రకాష్‌నారాయణవర్మ



రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 2 ప్రభాతవార్త రైల్వేకోడూరు మండలంలోని మైసూరువారిపల్లె, శెట్టిగుంట గ్రామాల్లో ప్రధానమంత్రి నరేంద్రమోడి ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ సంకల్పయాత్రలో భాగంగా బిజెపి ఏర్పాటు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయడం కోసం ఈ కార ్యక్రమాన్ని బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేసిందని పార్లమెంట్ కిసాన్ మోర్చ అధ్యక్షులు జయప్రకాష్‌నారాయణవర్మ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర హార్టికల్చర్ కన్వీనర్ తోట శ్రీనివాసులు, వరిపూటి మల్లికార్జున, ప్రకృతి శ్రీనివాసులు, ఆదినారాయణ, మాదినేని బాల, రాజంపేట పార్లమెంటరీ మాజీ అధ్యక్షులు వాకచర్ల సుబ్బారావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం కోసమే ముఖ్యమంత్రి తపన

## రామిరెడ్డి ధ్వజారెడ్డి



రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 2 ప్రభాతవార్త ప్రజా సంక్షేమం కోసం నిత్యం పాటుపడే ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని రైల్వేకోడూరు ఉప మండలాధ్యక్షుడు రామిరెడ్డి ధ్వజారెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రం ఎన్నో ఆర్థిక ఇబ్బందులతో ఉన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట కోసం కట్టుబడి నిరంతరం ప్రజా సంక్షేమం కోసమే పాటు పడుతున్నారని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా ప్రతిఒక్క సంక్షేమ పథకాన్ని గడప గడపకు చేరుస్తున్నట్లు ధ్వజారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు నాయిని హరిక్రిష్ణారెడ్డి, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, రామక్రిష్ణ, గోపి, రమణారెడ్డి, రాజారెడ్డి, శివారెడ్డి, వైఎస్ కరిముల్లా, కొప్పల శంకరయ్య పలువురు వైసిపికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

## కనీస వసతులకు కడుదూరం ఆ వీవర్స్ కాలనీ



ఓబులవారిపల్లె, డిసెంబరు 2, ప్రభాతవార్త: ఓబులవారిపల్లె మండలం చిన్న ఓరంపాడు పంచాయతీలో ఉన్న వీవర్స్ కాలనీలో కనీస వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు వాపోతున్నారు. తేలిక పాటి వర్షం కురిసినా రోడ్లు బురదమయం అయ్యి అవస్థలు పడుతున్నామన్నారు. సీసీ రోడ్లు కూడా వేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ చూపి గ్రామాన్ని అభివృద్ధిలో నడిపించాలని ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు.

# అక్రమ కేసులు ఎత్తివేయాలి



కడప వైద్య విభాగం, డిసెంబరు 2, ప్రభాతవార్త: అక్రమ కేసులు ఎత్తేయాలని వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలతో ఏర్పడిన అకిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో జేసీని మరియు ఎస్పీని కలిసి యాకూబ్ సాహెబ్ మసీదు స్మశానానికి సంబంధించిన అక్రమ కేసులుఎత్తివేయాలనిమెమొరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ లక్ష్మీరెడ్డి, కాంగ్రెస్ ఎస్ఏ సత్తార్, అఖిలపక్ష కమిటీ కన్వీనర్ ప్రసాద్, సీపీఐ వెంకట శివ, సీపీఎం రామ్మోహన్, , బీఎస్పీ గురప్ప,డీఎంకే సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ విషయంలో అధికారుల నుంచి సరైన స్పందనరాని పక్షంలో పెద్దఎత్తున ఆందోళన చర్యలు చేపడతామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.,

## తుఫాన్ పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

## :విద్యుత్ శాఖ ఏఈ చిన్నయ్య



బద్వేలు అర్బన్ ,డిసెంబర్ 2 ప్రభాతవార్త : బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా తుఫాన్ వస్తుండడంతో రైతులంతా అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ ఏఈ చిన్నయ్య పేర్కొన్నారు. శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులను, రైతులనుద్దేశించి మాట్లాడుతూ తుఫాన్ కారణంగా వీచే గాలులకు కరెంటుమోటారు మునిగి, స్టార్ర్స్, డబ్బాలు తడిసి ఉంటాయి కావున జాగ్రత్తగా ఉండాలని స్తంబాలు పడిపోయి, వైర్లు తెగిపోయే అవకాశం ఉందని, ఆక్వా రైతులు, ఏరియేటర్స్‌ను ముట్టకోరాదని సూచించారు. అలాగే ఇండ్లకు సంబంధించిన సర్వీస్ వైర్లను , వాటితో వేలాడే ఇనుస తీగలను , కరెంటు స్తంబాలను , ఇనుప స్తంబాలకు దూరంగా ఉండాలన్నారు. విద్యుత్ ప్రమాదాలపట్ల జాగ్రత్తలు వహించాలని, అలాగే ఏదైనా విద్యుత్ సమస్య ఉంటే మీ లోకల్ లైన్ ఇన్‌స్పెక్టర్‌కు కాని, లైన్‌మెన్‌కు గాని , సబ్ స్టేషన్ దృష్టికి తేవాలన్నారు. అలాగే 1912కు తెలియజేయాలని సూచించారు.

## ఉరి వేసుకొని అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

అట్లూరు,డిసెంబర్ 2 ప్రభాతవార్త; మండలంలోని మాడుపూరు గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న కోనరాజుపల్లె లో ఉరి వేసుకొని ఆగ్రామానికి చెందిన గంపల చిన్న ఎల్లయ్య(39) అనే వ్యక్త శనివారం మృతి చెందాడు.ఆ గ్రామంలోని ఉన్నత పాఠశాల గేటుకు ఉరి వేసుకొని మృతి చెందాడు.సమాచారం అందుకొన్న పోలీసులు వెంటనే సంఘటనా స్దలానికి చేరుకొన్నారు.రూరల్ సిఐ సుదర్శన్ ప్రసాద్ విషయాన్ని పరిశీలించారు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసామని పోలీసులు తెలిపారు.అనంతరం మృదేహాన్ని పోస్టుమార్టం కోసం బద్వేలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.అయితే అనుమానాస్పదంగా మృతి చెందిన విషయంపై దర్యాప్తు ప్రారంబించామని ఎస్ఐ కేసి రాజు తెలిపారు.

## కొండ చిలువ

ఖాజీపేట, డిసెంబర్ 2ప్రభాతవార్త: ఖాజీపేటలో శనివారం మరోసారి కొండచిలువ కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే ఖాజీపేట గ్రంథాలయం సమీపంలో పది అడుగుల కొండ చిలువ కనిపించింది. గతంలో మసీదు ప్రాంగణంలో కొండచిలువ కలకలం రేపిన సంగతి తెలిసిందే. తరచూ కొండ చిలువలు కనిపించడంపై స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. కొండచిలువ ప్రత్యక్షంపై స్థానికులు అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు.

## మాట్లాడుతున్న బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి

## ఖాజీపేటలో వీక్షిత్ భారత్ సంకల్పయాన్మత

ఖాజీపేట, డిసెంబర్ 2ప్రభాతవార్త: కూనవారిపల్లి గ్రామం ఖాజీపేట ఎమ్మార్వో ఆఫీసులో వీక్షిత్ భారత్ సంకల్పయాత్ర శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు అభివృద్ధిపై వీక్షిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో లబ్దిదారులకు వివరిస్తున్నామన్నారు. మైదుకూరు నియోజకవర్గం కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు మాటా ్లడుతూ దేశంలోని అతిపెద్ద ఇన్సూరెన్స్ వల్ల ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయలు బీమా వర్తిస్తుందని ఈ ఘనత ప్రధాని నరేం ద్రమోడికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలోమైదుకూరు నియోజకవర్గ బిజెపి మాచనూరు సుబ్బరాయుడు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీదేవి, ఖాజీపేట మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్, రామకృష్ణ, ఈఓపీఆర్డీ సుబ్బారెడ్డి, ఖాజీపేట సచివాలయ పంచాయతీ సెక్రటరీలు, అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థికి బహుమతి అందజేస్తున్న జిల్లా ఎస్పీ

**వ్యాస రచన పోటీలో ప్రథమ స్థానంలో మయూరీశ్వరి - జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ చేతుల మీదుగా ప్రైజ్ మనీ సర్టిఫికెట్**



పోరుమామిళ్ళ రూరల్, డిసెంబర్ 2ప్రభాతవార్త: వైఎస్సార్ జిల్లా స్థాయిలో లైంగిక వేధింపులు నుండి స్త్రీలు, పిల్లల రక్షణ సామాజిక బాధ్యత అనే అంశంపై జరిగినటువంటి వ్యాస రచన పోటీలో పోరుమామిళ్ళలోని ఓఎల్ఎఫ్ బాలికల పాఠశాల లో 10వ తరగతి చదువుతున్న మయూరీశ్వరి ప్రథమ స్థానంలో నిలిచి పోలీసు డిపార్ట్‌మెంట్ నుండి ప్రశంసలు అందుకున్నారు. ఆ అమ్మాయి శనివారం జిల్లా ఎస్పీ సిదా ్ధర్థ్ కౌశల్ చేతుల మీదుగా 5000 రూపాయలు ప్రైజ్ మనీ సర్టిఫికెట్ అందుకున్నారు. అక్టోబర్ 26వ తేదీ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఈ వ్యాస రచన పోటీలో తన ప్రతిభను చూపించి ఆమె ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ లూసి మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థిని విశేష ప్రతిభ చూపించి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవడం చాలా గర్వకారణంగా ఉందని ఆమె అభినందిస్తూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఆరోగ్యరాణి, సిస్టర్ విజయరాణి,సిస్టర్ విజయభారతి, ఉపాధ్యాయులు జానీ,కావేరి, బాబు, సరళ, అనిత, మల్లిక తదితర ఉపాధ్యాయులు మయూరీశ్వరీని అభినందించారు.

## జగన్ పాలనలో ఏపీకి గొప్ప భవిష్యత్తు

కలకడ, డిసెంబరు 02 ప్రభాతవార్తః మండలంలోని బాటవారిపల్లె పంచాయతీలోని సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరణ జరిగింది. ఎంపీపీ మాట్లాడుతూరాష్ట్ర అభివద్ధికి ఎంతగానో కషిచేస్తున్న మన సీఎం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి వివరించాలని వలంటీర్స్ చెప్పారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ పరమేశ్వరరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు వెంకటరమనారెడ్డి, మోహన్‌రాజా, ఇనాయతుల్లా, షబానాభాను, నాయకులు, సచివాలయ

## బెనర్జీ హత్యాయత్నం కేసులో ముద్దాయిలు అరెస్ట్



ప్రొద్దుటూరు క్రైం, డిసెంబరు 2, ప్రభాతవార్త: నందం సుబ్బయ్య హత్య కేసులో నిందితుడైన బెనర్జీపై అక్టోబరు నెలలో జరిగిన హత్యాయత్నం కేసులో ప్రధాన ముద్దాయిలైన భరత్‌కుమార్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డిలను శనివారం ఉదయం మూడో పట్టణ ఇన్‌స్పెక్టర్, సిబ్బంది అరెసుష్ట చేసినట్లు ఇన్‌ఛార్జి డీఎస్పీ నాగరాజు పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి వెల్లడించారు. తరచుగా ఇరు పార్టీల నాయకులు విలేకరుల సమావేశాల్లో తీవ్రస్థాయిలో విమర్శించుకోవడం తారా స్థాయికి చేరిందని పథకం ప్రకారం సాధికార సామాజిక బస్సు యాత్రను అదును చేసుకొని ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు గాంధీ రోడ్డుపైన బెనర్జీని ముద్దాయిలు బైకును ఢీకొట్టి అందుబాటులో ఉన్న కొడవలితో దాడి చేసి హత్యాయత్నం చేసి ఆపై బైకుపై పరారయ్యారని తెలిపారు. ముద్దాయిలను అరెస్టు చేయడం జరిగిందని చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని డీఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందిని అభినందించి ముద్దాయిలను రిమాండ్‌కు తరలిస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఎస్ఆర్ఐటీలో నేషనల్ లెవెల్ టెక్నోహోలిక్స్ 2కే23 యుతోపియా 2కే23



ప్రొద్దుటూరు క్రైం, డిసెంబరు 2, ప్రభాతవార్త: సాయిరాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలలో 2వ తేదీ శనివారం జాతీయ స్థాయి టెక్నోహోలిక్స్, యూతోపియా 2కే23 టెక్నికల్ సింపోజియం, మేనేజ్‌మెంట్ టెస్ట్ నిర్వహించినట్లు ప్రిన్సిపల్ డా.పాండు రంగన్‌రవి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జేఎన్‌టీయూకాలేజ్‌ఆఫ్ ఇంజినీరింగ్ అనంతపురం ఈఈఈ హెచ్‌ఓడీ డా.ఎం.రామశేఖర్‌రెడ్డి, మరియు డీన్, ఫాకల్టీ ఆఫ్ ఇంజినీరింగ్ వైఎస్ఆర్ ఇంజినీరింగ్ కాలేజీ వైవీయూ డా.కె.వెంకటరమణయ్య హాజరయ్యారు. అనంతరం వవారు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను ప్రదర్శించడానికి ఈ వేదిక చాలా ఉపయోగపడుతుందన్నారు. ఈ ఫెస్ట్‌కు 711 మంది జాతీయ స్థాయిలో హాజరైనందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వవీర కల్యాణ్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డా.వెంకటేశ్వరరెడ్డి, హెచ్‌ఓడీలు, అధ్యాపకులు పాల్గొన్నారు

## అష్టబంధన మహాకుంభాభిషేకానికి అంకురార్పణ



పులివెందుల, డిసెంబర్ 02, ప్రభాతవార్త ః పులివెందులలోని శ్రీపద్మావతి సమేత కల్యాణ వేంకటరమణస్వామి ఆలయంలో అష్టబంధన మహాకుంభాభిషేకానికి శనివారం అంకురార్పణ చేశారు. ఐదురోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. ఈనెల 7న గురువారం స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవం, మధ్యాహ్నం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పులివెందుల మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, హాల్ గంగాధర్‌రెడ్డి, తదితరులు శనివారం సాయంత్రం స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా వీరిని పూలమాలలు, శాలువాలతో ఆలయ కమిటి సభ్యులు సత్కరించారు.

## 5లీటర్ల సారా స్వాధీనం- ఒకరు అరెస్టు



పీలేరు, డిసెంబరు 02 ప్రభాతవార్తః స్థానిక ఎస్ఈబీ సీఐ గురుప్రసాద్‌కు అందిన రహస్య సమాచారం మేరకు మండలంలోని ఇందిరమ్మ కాలనీ వద్ద శనివారం దాడులు చేయగా ఇదే గ్రామానికి చెందిన మూడే వెంకటలక్ష్మమ్మ వద్ద 05లీటర్లు సారా కలిగి ఉండగా అరెస్టుచేసి రిమాండుకు తరలించారు. ఈదాడిలో ఎస్ఈబీ సీఐ గురుప్రసాద్, ఎస్సై లక్ష్మీనరసయ్య, సిబ్బంది హెచ్‌సీ మునిసుందరం, పీసీలు లోకేష్, సుధాకర్, బాలకష్ణ లు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్టు సర్క్యూట్ తో ఆపార నష్టం



పీలేరు, డిసెంబరు 02 ప్రభాతవార్తః స్థానిక చిత్తూరు మార్గంలో ఉన్న హట్సన్ మిల్క్ డైరీ పార్లల్ నందు విద్యుత్ షార్ట సర్క్యూట్ వలన మంటలు వ్యాపించాయి. అగ్నిమాపక కేంద్రాధికారి మస్తాన్ ఆధ్వర్యంలో సిబ్బందిహేమాద్రిరెడ్డి,శ్రీనివాసులు, వెంకటేష్, షకీల్ బందం మంటలను పూర్తిగా అదుపుచేశారు. హట్సన్ డైరీ మిల్క్ పార్లల్ యజమాని సిద్దారెడ్డి ఐస్‌క్రీమ్ పార్లల్‌ను నిర్వహిస్తున్నారు. మద్యాహ్నం మంటలు రావడంతో అగ్నిమాపక సిబ్బందికి తెలిపారు. విద్యుత్ షార్టు సర్క్యూట్ వల్ల దాదాపు రూ.3లక్షలు నష్టం వాటిల్లినట్లు యజమాని తెలిపారు.

## గర్భవతులకు ప్రతి నెల ఆరోగ్య పరక్షీలు తప్పనిసరి

పీలేరు, డిసెంబరు 02 ప్రభాతవార్తః



గర్భిణీ కాలంలో ప్రతినెల తప్పనిసరి గా ప్రభుత్వ వైద్యనిపుణులతో ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య గర్భిణీ స్త్రీలకు సూచించారు. శనివారం తలపుల పీహెచ్‌సీ వైద్యాధికారి ఆదేశాల మేరకు ఒంటిల్లులో గర్భిణీ స్త్రీలకు ఆరోగ్యపరీక్షలతో పాటు అమ్మ క్షేమం, అంశంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గర్భిణీలు మొదటి త్రైమాసికం తరువాత ఉన్న రక్తనమోదును బట్టి రోజుకి ఒకటి, లేదా రెండు ఐరన్ మందులుతో పాటు పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలన్నారు. వ్యక్తిగత శుభ్రత లాంటి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆసుపత్రి కాన్పు ప్రయోజనాలు గుర్తించాలని కొండయ్య గర్భిణీలకు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో వసుందర, నాగముత్యం, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్పస్వామి ఉత్సవ విగ్రహం ఊరేగింపు



కేవి.పల్లె, డిసెంబరు 02 ప్రభాతవార్తః మండలంలోని గర్నిమిట్టలో అయ్యప్పస్వామి ఉత్సవ విగ్రహం, వినాయకస్వామి, సుబ్రమణ్యస్వామి విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి గర్నిమిట్ట యల్లమ్మ ఆలయంలో పూజలు జరిపారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. అనంతరం ట్రాక్టర్‌లో విగ్రహాలను ఉంచి నగరోత్సవం నిర్వహించారు. ఈకార్యక్రమంలో అయ్యప్ప భక్తులు, జడ్పీటీసీ గజ్జల శ్రుతి, యువజన కన్వీనర్ గజ్జల శీనురెడ్డి, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

కేవి.పల్లె, డిసెంబరు 02 ప్రభాతవార్తః కేవి.పల్లె పంచాయతీ పరిధిలోని యర్రచేనుపల్లె సుందాలవాండ్లపల్లె మీదుగా మారెళ్ల రోడ్డు వరకు నూతనంగా రోడ్డు నిర్మాణానికి శనివారం జడ్పీటీసీ గజ్జల శ్రుతి పూజలు జరిపి భూమి పూజ చేశారు. మండల కేంద్రానికి కిలోమీటరు దూరంలో ఉన్న ఈగ్రామానికి ఇప్పటివరకు దారి లేకప్రజలు ఇబ్బందులు పడుతూ ఉన్నారు. ప్రస్తుతం ఇటీవల ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా గ్రామస్తులు మహిళలు మా ఊరికి రోడ్డు వేయాలని విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే శనివారం పనులు చేపట్టడానికి అనుమతి ఇవ్వడంతో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మండల యూత్‌కన్వీనర్ గజ్జల శీనురెడ్డి, చిన్న యర్రమరెడ్డి, కోఆప్షన్ సభ్యులు సైఫుల్లాఖాన్, సురేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వసతి గృహాన్ని సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జీ

కడప లీగల్, డిసెంబరు 2, ప్రభాతవార్త: నగరంలోని ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.ఫక్రుద్దీన్ శనివారం పరిశీలించి వసతి గృహంలో న్యాయవిజ్ఞాన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ప్రభుత్వ బాలుర వసతి గృహంలో పిల్లలకు అందుతున్న సవతి, సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే వసతి గృహ ఆవరణలో ఉన్న వంట శాలను వసతి గదులను ఆయన స్వయంగా పరిశీలించారు. అలాగే విద్యార్థుల హాజరుపట్టికను విద్యార్థులకు అందజేస్తున్న భోజన పట్టికను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.మనోహర్, డిప్యూటీ సూపరింటెండెంట్ దేవరాజు, చిల్డ్రన్స్ హోం వీరయ్య, సుదర్శన్‌రెడ్డి, వైద్యాధికారి శ్రీమతి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## భూ హక్కు చట్టంపై న్యాయవాదుల చర్చావేదిక

కడప లీగల్, డిసెంబరు 2, ప్రభాతవార్త: ఏపీ రాష్ట్ర ప్రభుత్వం అక్టోబరు 31న ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 27/23 భూ హక్కు చట్టం తీసుకొచ్చిన చట్టంపై నందలూరు న్యాయవాదుల సంఘం సమావేశ మందిరంలో సంఘం అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది దాసరి నరసింహులు అధ్యక్షతన భూ చట్టంపై చర్చావేదిక జరిగింది. ఈ చర్చావేదికలో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ చర్యలో అధ్యక్షత వహించిన నరసింహులు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసిన భూ హక్కుల చట్టం వలన సామాన్య ప్రజలకు, పేదవారికి విఘాతం కలిగించే చట్టమన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీపీ షమీవుల్లాఖాన్, నందలూరు పట్టణ ప్రముఖుడు సుబ్బరామయ్య, ఆనంద్‌కుమార్, మోహన్, ఆలీ, మహిళా న్యాయవాది మీనా, నూర్ అహ్మద్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## జలకల బోర్లు మంజూరు చేస్తామని ఎంపీ మిథున్‌రెడ్డి హామీ

కలకడ, డిసెంబరు 02 ప్రభాతవార్తః రాజంపేట పార్లమెంటుసభ్యులు , లోకసభ ప్యానల్ స్పీకర్ పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డిని కలకడ ఎంపీపీ శ్రీదేవిరవికుమార్‌లు కలిసి కలకడ మండలానికి ససంబంధించి వైఎస్సార్ జలకళ పథకం కింద బోర్లు మంజూరు చేయమని కోరడంతో రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డి మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం రాయచోటిలో నిర్వహించిన మెగా జాబ్‌మేళాలో ఎంపీ మిథున్‌రెడ్డితో రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, జడ్పీ ఛైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డితో ఎంపీపీ శ్రీదేవి కలిసి మెగాజాబ్ మేళాలో పాల్గొన్నారు.

## 25 కుటుంబాలు తెదేపాలో చేరిక



జమ్మలమడుగు, డిసెంబరు 2, ప్రభాతవార్త: మైలవరం మండలం దొమ్మర నంద్యాల గ్రామంలో 25 కుటుంబాలను తెదేపా కండువా కప్పి పార్టీలోకి తెదేపా ఇన్‌ఛార్జి భూపేష్ సుబ్బరామిరెడ్డి శనివారం ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెదేపా ప్రభుత్వం రాబోతోందని ప్రజలు తెదేపాను స్వాగతించేందుకు ఎదురుచూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో చైతన్యరెడ్డి, గోపాల్, నాగలక్ష్మయ్య, వల్ల ప్రసాద్, ఇమాం హుసేన్, సల్మాన్, రసూల్, వీఎం బాషా, సుధాకర్, లక్ష్మీ నరసయ్య, రాఘవ, హుసేన్‌పీర్,పెద్దన్న, రాజారెడ్డి, నాగరాజు, షరీఫ్, కృష్ణారెడ్డి,బాషా,నూర్ బాషా, తెదేపా నాయకులు, కార్యకర్తలు,25 కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

## గండికోటలో అక్రమ నిర్మాణాలు తొలగింపు

జమ్మలమడుగు, డిసెంబరు 2, ప్రభాతవార్త: పర్యాటక కేంద్రం గండికోటలో అక్రమ నిర్మాణాలను రెవెన్యూ శాఖాధికారులు జేసీబీలతో కూల్చివేశారు.స్థానికుల ఫిర్యాదుల మేరకు రెవెన్యూ అధికారులు ఈ అక్రమ కట్టడాలపై కొరఢా ఝుళిపించారు.గండికోటలోఅక్రమనిర్మాణాలు చేపట్టనీ యమని రెవెన్యూ అధికారులు హెచ్చరించారు.

## ఓటరు వెరిఫికేషన్‌లో పాల్గొన్న వేంపల్లె ఖాదర్‌బాషా

కలికిరి, డిసెంబరు 2, ప్రభాతవార్త: కలికిరి ఇందిరమ్మ కాలనీలో శనివారం చదివేవాళ్లపల్లి పోలింగ్ బూతు వద్ద ఓటరు జాబితా వెరిఫికేషన్‌లో కలికిరి మేజర్ పంచాయతీ వార్డు మెంబర్లు వేంపల్లె ఖాదర్‌బాషా తదితరులు పాల్గొని పరిశీలించారు. పోలింగ్ బూతు 198 / 199లను పరిశీలించి



## రేషన్ పంపిణీని పరిశీలించిన రెవెన్యూ అధికారులు

దువ్వూరు, డిసెంబరు 2, ప్రభాతవార్త: మండల పరిధిలోని అన్ని చౌక దుకాణాల్లో 1వ తేదీ నుంచి పంపిణీ చేస్తున్న రేషన్ సరుకులను మండల తహసీల్దారు రమాకుమారి ఆధ్వర్యంలో శనివారం పరిశీలించారు. అందులో భాగంగా తహసీల్దారు, డిప్యూటీ తహసీల్దారు, రెవెన్యూ ఇన్స్పెక్టర్, ఆర్ఐలు బృందాలుగా ఏర్పడి చౌకదుకాణాల ద్వారా రేషన్ పంపిణీ సక్రమంగా జరిగేలా చర్యలు తతీసుకుంటున్నారు. రేషన్ సక్రమంగా రావడం లేదని ఫిర్యాదులు రావడంతో జిల్లా అధికారులు సక్రమంగా పంపిణీ చేయాలని ఆదేశించడంతో వారు 1వ తేదీ నుంచే రేషన్ పంపిణీ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తహసీల్దారు తెలిపారు.

## పోలింగ్ నిర్వహణపై అధికారులకు అవగాహన



తంబళ్లపల్లె, డిసెంబరు 2, ప్రభాతవార్త: తంబళ్లపల్లె నియోజకవర్గంలోని పోలింగ్ సెక్టార్ అధికారులకు శనివారం పోలింగ్ నిర్వహణపూ పూర్తిస్థాయిలో అవగాహన నిర్వహించారు. తంబళ్లపల్లె ఎన్నికల ప్రధాన అధికారి రాఘవేంద్ర ఆధ్వర్యంలో సెక్టార్ అధికారులకు ఏఎస్ఓ రాఘవరెడ్డి ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ మౌలాలిలు పోలింగ్ కేంద్రంలో ఈవీఎంలు , వీవీ ప్యాడ్స్, కంట్రోలింగ్ ప్యాడ్స్ వాటి పనితీరుపై కూలంకషంగా విశదీకరించారు. ఈ సందర్భంగా ఈవీఎం వీవీ ప్యాడ్ పనితీరును అధికారులందరికీ దగ్గరుండి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, నియోజకవర్గంలోని ఎన్నికల సెక్టార్ అధికారులు, కంప్యూటర్ ఆపరేటర్లు కిషోర్, దినకర్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం

తంబళ్లపల్లె, డిసెంబరు 2, ప్రభాతవార్త: తంబళ్లపల్లె మండలం పరసతోపు పంచాయతీ దాదం వడ్డీపల్లికి చెందిన కొమ్మిరి గౌతమి, రామానుజులు, చల్లా శ్రీనాత్ మరియు గ్రామస్థులు గ్రామ సమీపంలో ఏడాది క్రితం శ్రీఅభాంజనేయ స్వామి ఆలయం నిర్మించారు. శనివారం ఆలయ వార్షికోత్సవ సందర్భంగా అభయాంజనేయస్వామి ఆలయంలో కార్య నిర్వాహకులు, కొమ్మిరి గౌతమి రామాంజులు, చల్ల శ్రీనాథ్, గ్రామస్థుల ఆధ్వర్యంలో వందలాది భక్తులు స్వామి వారికి ప్రత్యేక హోమాలు, భజనలు, ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. వార్షికోత్సవ సందర్భంగా పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి గ్రామోత్సవం..



పెండ్లిమర్రి, డిసెంబరు 2, ప్రభాతవార్త: పెండ్లిమర్రి మండలం వెల్లటూరు గ్రామంలో వెలసిన శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ సన్నిధిలో గురుస్వామి వడ్డెమాను నాగమల్లారెడ్డి మరియు అయ్యప్ప భక్త బృందం శనివారం గాలం బ్రదర్స్ ఆధ్వర్యంలో భారీగాభక్తులకుఅన్నదానకార్యక్రమం ప్రారంభించారు. చెన్నకేశవ స్వామి సన్నిధానం అయ్యప్ప స్వాముల శరణు ఘోషతో భక్తులతో కిక్కిరిసింది.

## సామాజిక సేవా సంస్థ అంబులెన్స్ సర్వీస్ సెంటర్ ప్రారంభం

**- మాజీ టీటీడీ పాలక మండలి సభ్యులు సుగవాసి ప్రసాద్‌బాబు**



రాయచోటి రూరల్, డిసెంబరు 2, ప్రభాతవార్త: మాసాపేటలో అంబులెన్స్ సర్వీస్ సెంటరు ప్రారంభోత్సవ కార్యక్రమానికి మనం సామాజిక సేవా సంస్థ వారు ఆహ్వానం మేరకు శనివారం విచ్చేసిన మాజీ టీటీడీ పాలక మండలి సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెదేపా నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు, కుటుంబ సభ్యులకు ఘన స్వాగతం పలికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అంబులెన్స్ సర్వీస్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. ప్రసాద్ బాబు మాట్లాడుతూ 1983 పదో తరగతి బ్యాచ్ వారు ఈ సంస్థను స్థాపించి కొద్ది సంవత్సరాలుగా వివిధ కార్యక్రమాలు పేద ప్రజల కోసం, అనాథల కోసం అంబులెన్స్‌లు, మరియు శవ రథ యాత్ర, ఫుడ్ బ్యాంక్, కంటి కార్యక్రమాలు చేస్తూ మాసాపేటలో అంబులెన్స్‌ను ఈరోజు ప్రారంభించడం మనం కమిటీ ఛైర్మన్, సభ్యులకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు బయ్యారెడ్డి, మహేశ్వరరాజు, విజయలక్ష్మీ జువెలర్స్ యజమాని సుగవాసి జానకీరాం, వీఆర్ వెంకటరామిరెడ్డి, కుప్పంరెడ్డి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పార్కులు, షాపింగ్ కాంప్లెక్సు పనులను పరిశీలించినఅధికారులు



రాయచోటి రూరల్, డిసెంబరు 2, ప్రభాతవార్త: జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్ ఆదేశాల మేరకు రాయచోటి మున్సిపాలిటీ పరిధిలో చేపట్టనున్న ఎపార్కులు, షాపింగ్ కాంప్లెక్సుల కొరకు చదును చేస్తున్న పనులను శనివారం మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, తహసీల్దార్ ప్రేమంత్‌కుమార్‌లు పరిశీలించారు. 604, 610 సర్వే నంబర్లలో ఉన్న నిర్మాణాలను తొలగించి ఎపార్కులకు కావాల్సిన ఏర్పాట్లను కూడా చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఆర్ఐ మల్లికార్జున, పట్టణ ప్రణాళిక సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ సంకల్పయాత్రలో హెల్త్ వర్కర్లు

## - ఉజ్వల గ్యాస్ పంపిణీ



లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు 2, ప్రభాతవార్త: వికసిత్ సంకల్ప యాత్రను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని లక్కిరెడ్డిపల్లె ఎంపీడీవో వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు శనివారం అనంతపురం గ్రామం సచివాలయాన్ని నందు వికసిత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని సర్పంచ్ వెంకట నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకట నారాయణరెడ్డి, గ్రామ ప్రజలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలగుంటలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర




బి.కొత్తకోట, డిసెంబరు 2, ప్రభాతవార్త: కొత్తకోట మండలం తుమ్మనంగుట్ట గ్రామ పంచాయతీ శీలంవారిపల్లి గ్రామ పంచాయతీలో శనివారం వికసిత్ భారత్ సంకల్ప యాత్రకు స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికి బ్రహ్మరథం పట్టారు. ఎంపీడీవో శంకరయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలను శాఖల వారీగా మండల స్థాయి అధికారులు, గ్రామ సభకు తెలిపారు. అనంతరం దేశ ప్రధాని మోదీ సందేశాన్ని గ్రామ సభలో ప్రజలందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఉజ్వల పథకం కింద లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీ నరసయ్య, జడ్పీటీసీ రామచంద్ర యాదవ్, ఎంఈఓ రెడ్డిశేఖర్, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్సై రామ్మోహన్ సేవలు చిరస్మరణీయం



బి.కొత్తకోట, డిసెంబరు 2, ప్రభాతవార్త: బి.కొత్తకోట పోలీసు స్టేషన్ ఎస్సైగా పని చేస్తున్న ఎస్సై రామ్మోహన్ బి.కొత్తకోట మండలంలో ప్రజలకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పలువురు ప్రశంసలతో ముంచెత్తారు. ఆయన చిత్తూరు జిల్లా గుడిపాల పోలీసు స్టేషన్‌కు బదిలీ చేయడంతో స్థానిక ప్రజలు తమ బాధను వ్యక్తం చేశారు. ఎస్సై రామ్మోహన్ కేసుల పరిష్కారంలో ఎవరికీ అన్యాయం జరగకుండా ఇరువర్గాలను రాజీ చేసి కేసులు పరిష్కరించినట్లు మండల ప్రజలు కొనియాడుతున్నారు. అదే విధంగా ఫ్రెండ్లీ పోలీస్ అనే పదానికి బి.కొత్తకోట ఎస్సై కేరాఫ్ అడ్రస్‌గా చెప్పవచ్చన్నారు. బి.కొత్తకోట మండలంలో ప్రతి మారు మూల గ్రామంలో ప్రజలతో మమేకమై అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా అందరి సహకారంతో బి.కొత్తకోట మండలంలో నేరరహితంగా తయారు చేయడానికి తన వంతు శాయశక్తులా కృషి చేసినట్లు చెప్పారు. మళ్లీ భవిష్యత్తులో మరొకసారి బి.కొత్తకోట స్టేషన్ ఆఫీసర్‌గా రావాలని స్థానిక ప్రజలు కోరుకోవడం గమనార్హం.

## మహిళను వేధించిన హెడ్ కానిస్టేబుల్ సస్పెండ్



ఓబులవారిపల్లె, డిసెంబరు 2, ప్రభాతవార్త: ఓబులవారిపల్లె మండలం చిన్నఓరంపాడు పంచాయతీ వీవర్స్ కాలనీకి చెందిన ఓ మహిళను హెడ్ కానిస్టేబుల్ భాస్కర్ లైంగికంగా వేధించారని మీడియాలో వార్తలు ప్రచురితం కావడంతో ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ చేతన్య సస్పెండ్ చేసినట్లు ఓబులవారిపల్లె ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు.

## కె ఓ ఆర్ ఎం ఇంజనీరింగ్ కళాశాలలో క్యాంపస్ సెలక్షన్

కడప నగరంలోని కె ఓ ఆర్ ఎం ఇంజనీరింగ్ కళాశాలలో క్యాంపస్ సెలక్షన్ లో కె ఓ ఆర్ ఎం విద్యార్థులు మంచి ప్రతిభ కనపరిచారని కె ఓ ఆర్ ఎం కరస్పాండెంట్ లికిత రెడ్డి గారు తెలిపారు. బెంగళూరుకు చెందిన పల్లె టెక్నాలజీస్ వారు నిర్వహించిన క్యాంపస్ సెలక్షన్ లో మా కళాశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభను కనబరిచినరని తెలిపారు ట్రైనింగ్ మరియు క్యాంపస్ (%జూ=%) సెలక్షన్ లో భాగంగా కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ లో ఏ సాయి దినేష్, వెంకట ప్రతాప్, వై వెంకట ప్రతాప్ కుమార్ రెడ్డి, కె రేవంత్ రెడ్డి, వి వసుమతి మేరీ స్వప్న ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ లో కె దినేష్ కుమార్ రెడ్డి, పి శ్రీ వందన, కె కీర్తి లు ప్రతిభ కనబరిచి క్యాంపస్ సెలక్షన్లో సెలెక్ట్ అయ్యారని ఆమె తెలిపారు వీరికి సంవత్సరానికి 3,50,000 శాలరీ ఉంటుందని తెలిపారు రాబోయే రోజుల్లో మరిన్ని క్యాంపస్ సెలక్షన్లు నిర్వహించి విద్యార్థిని విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లావణ్య, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ రెడ్డి మురళి మరియు కే ఓ ఆర్ ఎం అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు



## అంగరంగ వైభవంగా అయ్యప్పస్వామి గ్రామోత్సవం

చిన్నమండెం, డిసెంబర్ 2(ప్రభాతవార్త): మండలకేంద్రంలో బలిజపల్లెలో శుక్రవారం రాత్రి అయ్యప్ప స్వాములు అయ్యప్ప స్వామి గ్రామోత్సవాన్నిఅంగరంగవైభవంగానిర్వహించారు. గ్రామోత్సవంలో పాల్గొన్న అయ్యప్ప స్వాములు భక్తిపరవశంలో పరవశించిపోయారు. స్వామి వారి గ్రామోత్సవ నిర్వహించారు. కార్యక్రమంలో అయ్యప్పస్వాములువందలాది మంది పాల్గొన్నారు.

## మండెం లక్ష్మీ నరసింహస్వామికి ప్రత్యేక పూజలు



చిన్నమండెం, డిసెంబర్ 2(ప్రభాతవార్త): మండలంలోని దేవగుడిపల్లె గ్రామంలో జల్లావాండ్లపల్లె సమీపంలో మాండవ్యానది ఒడ్డున వెలసిన మహిమాన్వితుడు మండెం లక్ష్మీ నరసింమస్వామికి కార్తీక మాసం శనివారం అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొబ్బరికాయలు కొట్టి మొక్కుకున్నారు. ప్రతి శనివారం ఇక్కడికి మండల వాసులే కాక వివిధ ప్రాంతాల నుండి భక్తులు వస్తారు. వారిచేత అర్చకులుప్రత్యేకపూజాదికార్యక్రమాలు నిర్వహింపచేసి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

## వండాడి, పడమటికోన్న గ్రామాలను సందర్శించిన డిఏఓ

చిన్నమండెం, డిసెంబర్ 2(ప్రభాతవార్త): మండల పరిధిలోని వండాడి, పడమటికోన రెవెన్యూ గ్రామాలను జిల్లా వ్యవసాయ అధికారి చంద్రానాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మండలాన్ని కరువు మండలంగా ప్రకటించారని తెలిపారు. కరువు వలన ఎలా నష్టపోయిందోవివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఇన్‌చార్జ్ ఏడీఏ ఉమాపతి, ఏఓ గీత, ఆర్బీకేసిబ్బందిరేణుక, రైతులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం


**- రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి**



గాలివీడు, డిసెంబర్ 2(ప్రభాతవార్త): ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను పరిష్కరించడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందని రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన శనివారం మండల కేంద్రంలో పర్యటించారు. ఈ కార్యక్రమంలోమాజీఎంపీపీ వెంకటనారాయణరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు కేడం లక్ష్మయ్య, సర్పంచ్ పార్థసారథిరెడ్డి, మాజీ సర్పంచ్ మహమ్మద్‌రియాజ్, టీడీపీ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు, రామాంజులురెడ్డి, మాజీ వక్ఫ్‌బోర్డు మెంబర్ మహబూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా శ్రేణులు బీఎల్‌ఓలకు అందుబాటులో ఉండాలి

పీలేరు, డిసెంబరు 2 ప్రభాతవార్తః తెదేపా శ్రేణులు నేడు రేపు బీఎల్‌ఓలకు అందుబాటులో ఉండి ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి మార్పులు చేర్పులు చేపట్టాలని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఏదానా ఓటు హక్కు కోల్పోయినవారు, కొత్త ఓటర్లు నమోదు చేపట్టాలని అన్నారు.



## పేద, మధ్య తరగతి ప్రజలకు సీఎం సహాయ నిధి ఒక వరం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు డిసెంబర్ 2 ప్రభాతవార్త రాష్ట్రంలోని పేద మధ్య తరగతి ప్రజలకు సీఎం సహాయ నిధి ఒక వరం లాంటిదని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి పేర్కొన్నారు శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని చైర్పర్సన్ ఛాంబర్ లో సీఎం సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా కాకుండా అనారోగ్య దృష్ట్యా చికిత్స పొందిన 12 మందికి 11 లక్షల 23 వేల రూపాయల చెక్కులను అందించినట్లు తెలిపారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ఇప్పటికే వందల సంఖ్యలో కోట్ల రూపాయలలో సీఎం సహాయ నిధి కింద చెక్కులను పంపిణీ చేశామని తెలిపారు ఆరోగ్యశ్రీ ద్వారా అనేక రకాలైన రోగాలకు చికిత్స అందించడమే కాకుండా సీఎం సహాయ నిధి కింద ఆర్థిక సహాయం చేయడం అభినందనీయమన్నారు నాటి స్వర్గీయ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ఆర్ పాలనలో సీఎం సహాయనిధి పథకం వెలుగులోకి వచ్చిందన్నారు అందుకు అనుగుణంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సీఎం సహాయనిది పథకం ద్వారా అనేకమంది లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందిస్తోంది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం పొందిన లబ్ధిదారులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు కౌన్సిలర్లు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి పాతకోట వంశీధర్ రెడ్డి పిట్టా బాలాజీ కమల్ భాష వైసిపి నాయకులు ఎద్దుల రాయపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడమే ధ్యేయం

**- జాబ్‌మేళాను ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే, జడ్పీచైర్మన్, జిల్లా కలెక్టర్**

రాయచోటి, డిసెంబరు 2, ప్రభాతవార్త: యువతకయువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడమే తమ ధ్యేయమని ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిలు అన్నారు.



శనివారం రాయచోటి పట్టణంలోని సాయి ఇంజనీరింగ్ కాలేజీలో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిల ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను నిర్వహించారు. ఈ జాబ్ మేళాలో 120 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారన్నారు. జాబ్‌మేళాను జడ్పీ ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్, మైనార్టీ కమిషన్ ఛైర్మన్ ఇక్బాల్ అహ్మద్, మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్‌బాషా, జడ్పీ మాజీ వైస్ ఛైర్మన్ దేవనాథరెడ్డి, డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, జడ్పీటీసీలు వెంకటేశ్వరరెడ్డి, మాసన వెంకటరమణ, ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, గాలివీడు మండల కన్వీనర్ ఉదయ్‌కుమార్‌రెడ్డి తదితర నాయకులతో కలిసి ఎంపీ మితున్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిలు ప్రారంభించారు.

## రాష్ట్రషంలోని ముస్లిం మైనార్టీ సోదరులను నయవంచన చేసిన సైకో జగన్‌రెడ్డి



కడప వైద్య విభాగం, డిసెంబరు 2, ప్రభాతవార్త: రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీ సోదరులందరినీ నయవంచన చేశారని సైకో జగన్‌పై తెదేపా పరిశీలకులు, తెదేపా కడప నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు మండిపడ్డారు. శనివారం రాజంపేటలోని ముస్లిం మైనార్టీల అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాజంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి బత్యాల చెంగలరాయుడు, మైనార్టీ స్టేట్ ప్రెసిడెంట్ షేక్ ముస్తాక్ అహ్మద్, మాజీ ప్రొద్దుటూరు మున్సిపల్ ఛైర్మన్ ముక్తియార్, కుప్పం నియోజకవర్గ పరిశీలకులు గాజుల ఖాదర్‌బాషా, రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు, రాజంపేట ఎంపీటీసీలు, ముస్లిం మైనార్టీ లీడర్లు, ముస్లిం సోదరులు, మత పెద్దలు, హిమాంలు, భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## అబ్దుల్ రాయల్ కరీముల్లాకు ప్రశంసా పత్రం



కడప వైద్య విభాగం, డిసెంబరు 2, ప్రభాతవార్త: ఎయిడ్స్ లేని సమాజాన్ని నిర్వహణకు కృషి చేస్తాం, ఎయిడ్స్‌ని తరిమికొడతామని ప్రచార పోస్టర్లతో సేవలందిస్తున్న నగరానికి చెందిన అబ్దుల్ రాయల్ కరీముల్లాకు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా కడప కలెక్టరు సభాభవనంలో డీఎంహెచ్‌వో, కార్యక్రమం కార్యదర్శి హెచ్ఐవీ ప్రోగ్రాం ఆఫీసర్ భాస్కర్‌లు ప్రశంసా పత్రం అందజేశారు.

## ఎయిడ్స్‌పై యువత అవగాహన కలిగి ఉండాలి

**- జిల్లా యువ అధికారి మణికంఠ**



కడపవైద్యవిభాగం, డిసెంబరు2, ప్రభాతవార్త: ఎయిడ్స్ మహమ్మారిని దేశంలో ఉండకుండా పారదోలాల్సిన బాధ్యత యువతపైన ఉందని నెహ్రూ యువ కేంద్రం జిల్లా యువ కేంద్ర మణికంఠ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గోవిందరెడ్డి, ఎన్ఎస్ఎస్ వాలంటీరు సోలమన్, లక్ష్మీకాంత్, మునిరత్నం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య కళ్యాణమండపంలో హిందూ ధార్మిక సమ్మేళనం



పీలేరు, డిసెంబరు 2 ప్రభాతవార్తః హిందువుల ఆరాధ్య దైవం శ్రీరామచంద్రుని భవ్యమైన మందిరం నిర్మాణం ఆయోధ్యలో వచ్చే ఏడాది జనవరి 22వ తేదీ విగ్రహ ప్రతిష్ట జరుగుతున్న శుభగడియలు పురస్కరించుకుని గ్రామ గ్రామాన ధార్మిక చైతన్యం కల్పించి హిందూ సమాజంలో విశ్వాసం నింపడానికి హిందూ ధార్మిక సమ్మేళనాలు ఏర్పాటుచేయడం జరుగుతున్నది.

## ఘనంగా వీరాంజనేయస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

గాలివీడు, డిసెంబర్ 2(ప్రభాతవార్త): మండలంలోని పేరంపల్లె పంచాయతీలోని తాతిరెడ్డిగారిపల్లెకు సమీపంలో ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి అష్టాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారంతో ప్రారంభమై సోమవారంతో ముగియనున్నారని ఆలయ ధర్మకర్తలు తాతిరెడ్డి వనితారెడ్డి వెంకట్రామిరెడ్డిలు పేర్కొన్నారు. రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి బ్రహ్మోత్సవాలలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు.

## ఇస్లామిక్ బ్యాంకు ఏర్పాటు చేస్తామని జగన్ మోసం టిడిపి జిల్లా అధ్యక్షులు జగన్‌మోహన్‌రాజు



రాజంపేట అర్బన్, డిసెంబరు 2 ప్రభాతవార్త జగన్‌హయాంలో ముస్లింలకు కేటాయించిన స్థలాలు, చివరకు ప్రార్థన మందిరాల స్థలాలు కూడా వదలకుండా వైసిపి నేతలు ఆక్రమిస్తున్నారని తెలుగుదేశంపార్టీ ముస్లిం మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్ విమర్శించారు. శనివారం స్థానిక న్యూఆంధ్ర కళ్యాణమండపంలో టిడిపి అసెంబ్లి ఇన్‌ఛార్జి చెంగల్‌రాయుడు, నియోజకవర్గ మైనార్టీ విభాగం సంయుక్తంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1983కు ముందు మత ఘర్షణలకు మారుపేరుగా నిలిచిన హైదరాబాదు పాతబస్తీలో ఎన్‌టిఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత శాంతియుత వాతావరణం నెలకొల్పారన్నారు. ప్రస్తుత వైసిపి పాలనలో ఎన్నికల ముందు జగన్‌మోహన్‌రెడ్డి ముస్లిం మైనార్టీలకు ఇచ్చిన ఎన్నో హామీలను విస్మరించి నమ్మకద్రోహం చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి పెద్దఎత్తున మైనార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, పలువురు జనసేన నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అధికారంలో ఉంటేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం



ప్రొద్దుటూరు డిసెంబర్ 2 ప్రభాతవార్త రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు అధికారంలో ఉంటేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని టిడిపి యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి పేర్కొన్నారు శనివారం స్థానిక 21 వ వార్డు లో మాజీ కౌన్సిలర్ కాకి తిరుపతమ్మ కాకి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు సూర్యుడి భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి తో పాటు ఆయన పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ పాలనలో రాజధాని అంటూ ఒకటి లేకపోవడం దురదృష్టకరమన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రజా సంక్షేమం కోసం ప్రకటించిన పథకాల గురించి ప్రజలకు వివరించేందుకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. తిరిగి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తేనే రాష్ట్రం బాగుపడుతుందని ఆయన తెలిపారు రాజధాని రాష్ట్రం దేశంలో ఎక్కడా లేదన్నారు సీఎం జగన్ అధికారం నుండి వద్దనే రాష్ట్ర అభివృద్ధి సహకారం అవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య మాజీ పట్టణ అధ్యక్షులు ఘంటసాల వెంకటేశ్వర్లు చీమల రాజశేఖర్ రెడ్డి రసూల్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీలో మోనికా రెడ్డి



ప్రొద్దుటూరు డిసెంబర్ 2 ప్రభాతవార్త ప్రొద్దుటూరు నియోజకవర్గం ఉప్పరపల్లె గ్రామంలో ప్రొద్దుటూరు టిడిపి ఇంచార్జి డా.జి.వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి సతీమణి మోనికా రెడ్డి సోదరి హరిత రెడ్డి శనివారం బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకి గ్యారెంటీ” కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉప్పరపల్లె చావిటి లక్ష్మయ్య, సుధాకర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, శ్రీనివాసులు, ఎస్సీ కాలనీ అన్నమయ్య, భాస్కర్, లింగమయ్య, , టిడిపి నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చల్లా రాజన్న ఆధ్వర్యంలో కొనసాగుతున్న అన్నదానం



ప్రొద్దుటూరు డిసెంబర్ 2 ప్రభాతవార్త ప్రొద్దుటూరు పట్టణంలో నిరాశ్రయులకు పాదచారులకు ప్రయాణికుల ఆకలి తీర్చేందుకు సీమాంధ్ర బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీకృష్ణాలయ యాదవ సేవ కమిటీ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం మరియు పౌర్ణమి రోజున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే అందులో భాగంగా శనివారం స్థానిక మైదుకూరు రోడ్డులోని అన్వర్ థియేటర్ దగ్గర ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని చల్లా రాజగోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని నెలలుగా ప్రతి శనివారం మరియు పౌర్ణమి రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహించడంతో తనకెంతో సంతృప్తిని ఇస్తుందన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తానన్నారు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ తమ సదృప్తిని వ్యక్తం చేశారు భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేలా చల్లా రాజగోపాల్ కు శక్తిని అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చల్లా మహేష్ యాదవ్ చల్లా రవిశంకర్ యాదవ్ మూరబోయిన శ్రీనివాస యాదవ్ బీసీ నేత రామచంద్ర రాజు శ్రీనివాసులుసీతంపల్లిరమణజయచంద్రనల్లంరవిశంకర్ యేసునాద రెడ్డి శివ బోడెం ప్రసాద్ ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి తిరిగి అధికారం చేపట్టాలని సామాన్యుల తిరుమల పాదయాత్ర

ప్రొద్దుటూరు డిసెంబర్ 2 ప్రభాతవార్త రాష్ట్రంలో జరిగే 2024 సార్వత్రిక ఎన్నికలలో తిరిగి వైసిపి అధికారం చేపట్టి సీఎంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్యేగా రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విజయం సాధించాలని సామాన్యులు చేపట్టిన తిరుమల పాదయాత్రను ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి శనివారం ప్రారంభించారు స్థానిక పాత బస్టాండ్ సమీపంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయం దగ్గర వెలసిన శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన చిరు వ్యాపారులు చేపట్టిన తిరుమల పాదయాత్రకు జెండా ఊపారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర ఆదరణపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి రాయలసీమ కంప్లైంట్ అథారిటీ సభ్యులు కాకర్ల నాగ శేషారెడ్డి కౌన్సిలర్లు వరికూటి ఓబులరెడ్డి భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి కమల్ భాష వైసిపి పట్టణ అధ్యక్షులు కామిశెట్టి బాబు బిసి సంఘం కార్యదర్శి కంభం వెంకటేశ్వర్లు మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

